ANDHRA BHOOMI
SECUNDERABAD ANDHRA PRADESH
Grams "BHOOMI"
Phone: Editorial—72127
Office: Three Lines—72124
Regd. No. H/SD-6
ఉదయం *
Largest Circulated Telugu Daily Published From The Capital

ప్రారంభ సంచిక సెప్టెంబరు 1, 1974
ప్రజాతంత్ర
సామాజిక వారపత్రిక
సుజన పీరియాడికల్స్
నాంపల్లి స్టేషన్‌రోడ్ హైదరాబాద్-1

# ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరాశాస్త్రి

నాణ్యతకు, దార్యానికి
మన్నికకు గుర్తుంచుకోండి
గణేష్
రోలింగ్ షట్టర్స్
తయారు చేయువారు
గణేష్ రోలింగ్ షట్టర్స్
అండ్ ఇంజనీరింగ్ వర్క్స్
1-8-1024 కవాడిగూడ, సికింద్రాబాద్-3 ఫోన్: 74767

113233

సంపుటి : 14 సంచిక 318 • సికిందరాబాద్ 25—8—1974 ఆదివారం • 4 పేజీలు : 18 పైసలు

# రాష్ట్రపతిగా ఫకరుద్దీన్ అలీఅహమద్ ప్రమాణ స్వీకారం

## కుల, మత, వర్గ వివక్షతాలు రహితంగా ప్రజలకు సేవచేయడానికి వాగ్దానం

న్యూఢిల్లీ, ఆగస్టు 24 [పి టి ఐ]

భారత రిపబ్లిక్ ఐదవ రాష్ట్రపతిగా శ్రీ ఫకరుద్దిన్ అలీ అహమద్ నేడు పదవి స్వీకార ప్రమాణం చేశారు

కుల, మత, వర్గ వివక్షతలకు అతీతంగా ప్రజా సేవకు శ్రీ అహమద్ శపథం చేశారు

అస్సామ్ రాష్ట్రానికి చెందిన 68 ఏళ్ళ శ్రీ అహమద్ రాష్ట్రపతిపదవిని అలంకరించిన వారిలో రెండవవ ముసిమ్.

రాష్ట్రపతి భవన్‌లోని దర్బార్ హాల్‌లో జరిగిన ఉత్సవంలో సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ అజిత్‌నాథ్ రే శ్రీ అహమద్‌చే ప్రమాణస్వీకారం చేయించారు.

పదవి విరమణచేస్తున్న రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి, ఉపరాష్ట్రపతి శ్రీ జి. ఎస్. పాఠక్, ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ ఇతర మంత్రులు, పార్లమెంటు సభ్యులు వివిధ రాయబారుల అధిపతులు, దౌత్య ప్రతినిధులు రాష్ట్రపతి ప్రమాణస్వీకారోత్సవానికి హాజరయ్యారు ప్రాన్సిమెంటులోని ప్రతిపక్షపార్టీల సభ్యులు హాజరుకాలేదు

ప్రమాణస్వీకారానంతరం శ్రీ అహ్మద్ శ్రీ గిరి పరస్పరం సానాలు మార్చి అభినందించుకున్నారు శ్రీ గిరి శ్రీ అహమద్‌ను అప్యాయంగా ఆలింగనం చేసుకుని, తరలాడం చేశారు.

### ఐక్యత అవశ్యకత

రాష్ట్రపతిగా ప్రమాణస్వీకారం తరువాత శ్రీ అహమద్ తొలి పసంగంలోనే, దేవలం రాజకీయ సమస్యలు కాకుండా ప్రజల హృదయాలు, మనస్సులు ఐక్యం కావాలనీ, గ్రామీణ ప్రజలు, ఎస్‌సీ ప్రజలు, పేదలు, రైతులు, వ్యవసాయదారులు కార్మికులు అనే వివక్షతలేకుండా యావన్మంది ప్రజలలో ఈ ఐక్యత ఈనాడు అవసరమని పక్కాజ్ఞ చారు

మనదేశానికి మార్పులను అవకాశం కలిగించే రాజకీయ వ్యవస్థ ఏర్పడినది దేశ ప్రజలు తమ విశేషతలను కలవారు కలిగించి పరిపక్వత సాధించి ప్రపంచంలో ఏ ఇతర దేశానికి తీసిపోరు దేశంలో సహజ సంపద అపారంగా వున్నది ఈ అనుకూల పరిస్థితుల దృష్ట్యా, న్యాయమైన, అత్యుదయ కరమైన సామాజిక వ్యవస్థను మన మాతృభూమిలో స్థాపించ వచ్చునని శ్రీ అహమద్ దృఢ విశ్వాసం వెలిబుచ్చారు

భారత విదేశాంగ విధానం శాంతి పరంచ దేశాల మధ్య సామరస్యాన్యాయం సమానత్వం పాతిపదికగా అంతర్జాతీయ సమస్యల శాంతియుత పరిష్కారం అనే సిద్ధాంతాలపై ఆధారపడినదని పునరుద్ఘాటిస్తూ, అన్ని దేశాలతో ముఖ్యంగా ఇరుగు పొరుగు దేశాలతో స్నేహాన్ని పెంపొందించడాన్ని అభివృద్ధి పరచుకోవడమే భారత ప్రభుత్వం, భారత ప్రజల దృఢనిశ్చయమని ఆయన నొక్కి చెప్పారు

దేశం ఈనాడు ఆర్థికంగా అనేక కష్టాలలో ఉన్నదని చెబుతూ, రతంలో విదేశీ ప్రమాదం ఉత్పన్నమైనపుడు [illegible] ఆర్థిక సుస్థిరతను ఏర్పరచడమే కాకుండా ఎదుర్కోవడంలో కూడా అదే ఐక్యతా భావం, లక్ష్యశుద్ధి అవసరమని శ్రీ అహమద్ చెప్పారు.

### గిరికి జోహార్లు

పదవీ విరమణచేసిన శ్రీ వి. వి. గిరికి రాష్ట్రపతి శ్రీ అహమద్ జోహార్లర్పిస్తూ ఆయనను "ప్రజల రాష్ట్రపతి"గా అభివర్ణించడం ఎంతైనా సముచితమనీ రాష్ట్రపతిగా ఆయన ఎన్నికతో దేశ రాజకీయ చరిత్రలో ఒక మలుపు తిరిగిందని అన్నారు.

శ్రీ గిరి జీవితం త్యాగానికి, దళిత వరాల సేవకు ప్రతీక దేశంలో అత్యున్నతమైన పదవీ హుందాను కాపాడుతూనే, రాష్ట్రపతిగా ఆయన ప్రజలకు అతిసన్నిహితులయ్యారు శ్రీ గిరి చిరకాలం ఆయురారోగ్యాలతో వర్ధిల్లుతూ, జాతి సేవలో క్రియాశీల పాత్రనిర్వహించ కలరని శ్రీ అహమద్ ఆకాంక్ష వెలిబుచ్చారు

శ్రీ అహమద్ తన గురించి చెప్పు

(మిగతా 2వ పేజీలో)

## అధికార లాంఛనాలతో వి.వి. గిరికి వీడ్కోలు

న్యూఢిల్లీ, ఆగస్టు 24 పి టి ఐ

రాష్ట్రపతి పదవీ విరమణచేసి నేడు బెంగుళూరుకు బయలుదేరిన శ్రీ వి. వి. గిరికి అధికార లాంఛనాలతోను, అదనపు మర్యాదలతోను వీడ్కోలు చెప్పారు.

దేశంలో పదిమంది కాగయేవరకు ప్రతి పౌరుడు సేవకుసవలె పనిచేయాలని శ్రీ గిరి ఉద్బోధించారు

రాష్ట్రపతి శ్రీ అహమ్మద్ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ లోక్‌సభ స్పీకర్ శ్రీ ధిల్లాన్, కేంద్రమంత్రులు ఢిల్లీ మేయర్ వివిధ దళాల సైనిక ప్రధానాధికారులు పార్లమెంట్ సభ్యులు, శ్రీ గిరికి వీడ్కోలు చెప్పారు. విమానాశ్రయానికి చెందిన ప్రత్యేక విమానం "రాజ్ దూత్"లో శ్రీ గిరి బెంగుళూరుకు బయలుదేరి వెళ్ళారు

దేశంలో పతిపౌరునికి రోటీకు మూడు పూటలా భోజనం సమకూర్చడానికి అల్లు కట్టుకోవడానికి వస్త్రాలు, ఇతర కనీస సౌకర్యాలు అందేటట్టు ప్రభుత్వం నిర్మాణాత్మకమైన చర్యలు గైకొనడంలో సహకరించాలని ప్రజలంతా ఐక్యమత్యంగా ఉండాలని కూడా ఆయన విజ్ఞప్తిచేశారు

మాటలు ఉపన్యాసాలవల్ల ప్రయోజనం పొందింపజేయలేమని ఆయన హెచ్చరించారు

త్యాగాలు చేసి మనం శాంతి ప్రత్యం సంపాదించుకున్నామని, ఈనాడు ఆర్థిక స్థితి గతులు మెరుగు పరచుకోవడానికి కూడా అన్ని త్యాగాలు చేయాలని ఆయన చెప్పారు

రాష్ట్రపతి భవనంనుండి శ్రీ వి. వి. గిరి పాలం విమానాశ్రయానికి వెళ్ళారు. రాష్ట్రపతి శ్రీ ఫకరుద్దీన్ అలీకూడా ఆయనవెంట ఉన్నారు రాష్ట్రపతి భవనం వద్ద రక్షక దళం బృందం గౌరవ వందనం సమర్పించారు

విమానాశ్రయం వద్ద వివిధదళాల సైనిక

(మిగతా 2వ పేజీలో)

## బీహార్ పరిస్థితిపై ప్రధానితో యాదవ్ చర్చలు

న్యూఢిల్లీ, ఆగస్టు 24 పి టి ఐ

ఎ ఐ సి సి ప్రధాన కార్యదర్శి శ్రీ దండదేశ్ యాదవ్ నేడు ప్రధాని ఇందిరాగాంధీని కలుసుకొని బీహార్ పరిస్థితిపై తన అభిప్రాయంలో తెలియజేశారు

పాట్నాలో బీహార్ నాయకులతో మూడు రోజులపాటు చర్చలు జరిపిన శ్రీ యాదవ్ పార్టీలో ముఖ్యతగాదాలు సమసిపోయాయనీ కనీసం కొంతకాలంవరకైనా పార్టీ సభ్యులు కలసికట్టుగా పనిచేస్తే శ్రీ జయప్రకాశ్ ఉద్యమాన్ని ఎదుర్కోగలరని భావిస్తున్నారు

## రాధాకృష్ణన్ ఆరోగ్య పరిస్థితి మెరుగు

మద్రాసు, ఆగస్టు 24 పి టి ఐ

డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్‌కు ఉదరంలో అంతర్గత రక్తస్రావం నిలిచిపోయిందనీ ఆరోగ్యపరిస్థితి మెరుగైందనీ ఆయనకు చికిత్స చేస్తున్న డాక్టర్లు చెప్పారు

డాక్టర్ రాధాకృష్ణన్‌ను ఈనెల 20వ తేదీ ఉదయం అస్వస్థత కలిగి నర్సింగ్ హోమ్‌లో చేర్చారు సరిగా దానికి మూడు వారాలముందే ఆయన తమ్ముడింగ్ హోమ్ నుండి ఇంటికి వచ్చారు. జూన్ జూలై రెండు నెలలు ఆయన చికిత్స పొందారు

## వరదబాధితులకు సహాయానికై లోక్‌సభలో పలువురి అభ్యర్థన

న్యూఢిల్లీ, ఆగస్టు 24 పి టి ఐ

దేశంలోని వివిధ ప్రాంతాలలో వరదల వల్ల బాధితులైన ప్రజలకు వెంటనే తగు సహాయం అందజేయాలనీ జాతీయస్థాయిలో వరదల నివారణ పథకాన్ని రూపొందించాలనీ నేడు లోక్‌సభలో అన్ని పార్టీలకు చెందిన సభ్యులు కోరారు

వరదలు, కరువు పరిస్థితులకు వేడుకలు జరిగిన పత్యేక సమావేశంలో అన్ని పార్టీల సభ్యులు పాలొని ఎటేటా ఎవరి ప్రాంతాలలో ప్రజల్లో తీవ్ర అసంతృప్తికు గురి చేస్తున్న పక్షపాత వైపరీత్యాల ప్రభావాన్ని అరికట్టేందుకు దీర్ఘకాలిక చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు

వ్యవసాయాభివృద్ధి సహాయమంత్రి శ్రీ ఎ పి షిండే ఈవరదలలో పాలొని జరిగిన నష్టాలు వరదల బారిన పడ్డిన ప్రాంతాల్లో రైతులకు వితనాలు తదితర సామగ్రి కొనుగోలు చేసుకోవడానికి సహాయం అందజేయడానికి రాష్ట్రాలకు స్వల్పకాలిక రుణం కింద 60 కోట్లు మంజూరు అయినాయనీ, అస్సాం, బీహార్, ఉత్తర ప్రదేశ్‌లలో వ్యవసాయ ఉత్పత్తులు దెబ్బతిన కుండాచేసే మార్గాలను అన్వేషించడానికి ప్రభుత్వం అధికారులను నియోగించిందని చెప్పారు

తరచుగా కరువు ఏర్పడుతున్న ప్రాంతాలలో ప్రజలకు సహాయానికై ఆ ప్రాంతాల అభివృద్ధికై జరిపే ప్రజాకార్యక్రమాలలో 187 కోట్ల ఖర్చు శాస్త్రీయ పద్ధతులలో పటిష్ఠమైన కార్యక్రమం రూపొందించనీ కరువు నివారణ కార్యక్రమాలు రాష్ట్రాలకు సంబంధించినవి కావడంవల్ల ఈ విషయంలో కేంద్ర సంస్థను ఏర్పాటుచేసే విలులేదనీ శ్రీ షిండే చెప్పారు అయితే రాష్ట్రాలు చేసున్న కృషికి కేంద్రం కూడా తోడ్పడుతుందని మాత్రం ఆయన అన్నారు

కేంద్ర సిటి పాదుదల నిర్మాణశాఖ మంత్రి డాక్టర్ కె ఎల్ రావు మాట్లాడుతూ ఉత్తర, మధ్య, దక్షిణ ప్రాంతాలలో నదుల వరదల్ని అరికట్టడానికి మూడు అంశాలుగల ప్రణాళికను రూపొందించారు

బ్రహ్మపుత్రా నదిపై చైనాకు చెందిన భూభాగమైన టిబెట్‌లో ఒక ఆనకట్టను కట్టడం అవసరమనీ, ఈవిషయమై చైనాతో సంప్రదింపులు జరపడం అవసరమని ఆయన అన్నారు ఈ పాంతంలో పది సంవత్సరాల కాలంలో నిర్వహించే వరదల నిరోధక కార్యక్రమానికి 350 కోట్లు ఖర్చు అవుతుందనికూడా ఆయన అన్నారు

జనసంఘ సభ్యుడు శ్రీ జి.పి యాదవ్ మాట్లాడుతూ బీహార్‌పట కేంద్రం సవతితల్లి పేమను ప్రదర్శిస్తున్నదని ఆరోపించారు

కాంగ్రెస్ సభ్యుడు శ్రీ చింతామణి పాణిగ్రాహి మాట్లాడుతూ ఒరిస్సా రాష్ట్రం ఈ సంవత్సరం వరదలతో కరువుతో గురి అయిందన్నారు.

పతిపక్షం కాంగ్రెస్ సభ్యుడు శ్రీ పన్నాలాయ్ మెహతా మాట్లాడుతూ గుజరాత్ వరదలతో గురి అయిందన్నారు ఈ పరిస్థితిలో సహాయానికై 60 నుండి 70 కోట్లవరకూ అవసరమని ఆయన అన్నారు

కేంద్ర మాజీమంత్రి శ్రీ మొయినుల్ హక్‌చౌదరి మాట్లాడుతూ అస్సాం రాష్ట్రం ఎటేటా మిగతా అన్ని రాష్ట్రాలకంటే హెచ్చుగా వరదలతుగయ నష్టపోతున్నదన్నారు

సోషలిస్టు సభ్యుడు శ్రీ మధులిమాయే మాట్లాడుతూ సహాయకార్యక్రమాలకు నిధులు కేటాయించినట్టు తెలియవచ్చిందనీ ఈ విషయమై ప్రణాళికా మంత్రి ప్రకటన చేయాలని అన్నారు.

## ధన్‌బాద్ సమీపాన ప్రమాదంలో 15 మంది రైల్వే ఉద్యోగుల మృతి

ధన్‌బాద్, ఆగస్టు 24 (పి.టి.ఐ.)

ఒక్కడికు 150 కిలోమీటర్ల దూరంలో గల గుర్వావిది సానికంగా ఉన్న రైల్వే సిల్బందికి చెందిన రెండు పెట్టెలు 120 టన్నుల సంచార క్రేన్ ఢీకొని, అంతకు ముందు పటాలుతప్పిన గూడ్స్ పెట్టెలను లేవనెత్తే కార్యక్రమంలోఉన్న కార్మికులపై పడటంతో కొందరు అధికారులతోసహా 15 మంది రైల్వే కార్మికులు మరణించారు. మరి అరుగురికి గాయాలు తగిలాయి.

### పార్లమెంట్‌లో ప్రకటన

న్యూఢిల్లీ — ఈ సంఘటనపై రైల్వే ఉపమంత్రి శ్రీ ఖురేషీ పార్లమెంట్‌లో ఒక ప్రకటన చేశారు.

## రైలు వ్యాగన్లనుండి సరుకు దింపకుండా వర్తకుల జాప్యం

### కృత్రిమంగా కొరత సృష్టిస్తున్నవారిపై కఠిన చర్యలకు రాజ్యసభలో విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఆగస్టు 24 (పి.టి.ఐ.)

ఢిల్లీలోనూ ఇతర పటణాలలోనూ నిత్యావసర వస్తువులను తీసుకొని వచ్చిన రైల్వే వాగన్లనుండి సరుకులను దింపుకొనకుండా జాప్యంచేయడం ద్వారా సరుకుల కృత్రిమంగా వస్తువుల కొరతను సృష్టిస్తున్నారనీ. రైల్వేల అధికారులకూడా ఈ విషయంలో వర్తకులతో లాలూచీపడుతున్నారనీ నేడు రాజ్యసభలో పలువురు సభ్యులు విమర్శించారు

వాగన్లనుండి వరకులు సరుకులు దింపుకొనకుండా ఉండడాన్ని అనుమతించడానికి బదులు రైల్వేలు వాటిని స్వాధీనం చేసుకొని ప్రభుత్వ పంపిణీ వ్యవస్థద్వారా అమ్మించాలనీ సరుకులు దింపుకొనడానికి నిరాకరించిన వర్తకులకు దేశరక్షణ నిబంధనల క్రింద అరెస్టు చేయాలనీ వారు కోరారు.

శ్రీ ఓంప్రకాశ్ త్యాగి తదితరులు పవేశపెట్టిన సావధాన తీర్మానంపై చర్చకు రైల్వేల డిప్యూటీ మంత్రి శ్రీ మహమ్మద్ పసీఖురేషి జవాబిస్తూ ఢిల్లీలో ఈనెల 22 నాటికి ఆహార ధాన్యాలు, సిమెంటు, అగ్గిపెట్టెలు, కాగితం, పెద్ద తచ్చిన 661 వాగన్లు సరుకు దింపుకొనకపోవడం వల్ల నిలిచిపోయాయనీ 302 వాగన్లనుండి దింపుకున్న సరుకులు గూడ్స్‌షెడ్ నుండీ, పరిసర పాంతంనుండీ వర్తకులు ఇంకా తీసుకొనిపోలేదనీ, వాగన్ల నుండి దింపుకొనవలసిన సరుకులపై డెమరేజ్ చార్జీలు, గూడ్స్‌షెడ్‌లో ఉండిపోయిన సరుకులపై వార్ఫేజ్ చార్జీలు పెరిగిపోతున్నాయనీ, దింపుకున్న సరుకులను వర్తకులు తీసుకొని వెళ్ళిపోయేవరకు మిగతా వాగన్లనుండి సరుకులు దింపుకొనడానికి వీలుకలగదనీ ఢిల్లీలోనే కాక ఉత్తర రైల్వేలోని చాలా స్టేషన్లలో ముఖ్యంగా ఫజియాబాద్, వారణాసి, లక్నో జరిలీ స్టేషన్లలో పరిస్థితి ఇలాగే ఉందనీ చెప్పిన తదుపరి సభ్యులు ఈ విషయమై ఆందోళనచేసూ పై విజ్ఞప్తి చేశారు.

గూడ్స్‌షెడ్‌లోని సరుకులను తొలగించి తీసుకొని వెళ్ళిపోవాలని ఆయన వర్తకులకు రైల్వే అధికారులు తెలియజేశారు వారు ఆ సరుకులు తీసుకొని వెళ్ళకపోతే పక్షంలో మిగతా వాగన్లనుండి సరుకులు దింపుకొనేందుకు వీలుండదనీ, ఈ కారణంగా నిత్యావసరవస్తువుల సరవరాలో జాప్యం ఏర్పడి పజలకు అనవసరంగా యిబ్బంది కలుగుతున్నదనీ, వర్తకులు అనుసరిస్తున్న ఈ విధానాలను గురించి పతికలద్వారా ప్రజలకు తెలియజేయడం అవసరమని భావిస్తున్నామనీ శ్రీ ఖురేషీ అన్నారు

రైల్వేల అధికారులు వర్తకులతో లాలూచీపడి నిత్యావసర వస్తువుల కొరతను సృష్టిస్తున్నారనే ఆరోపణను శ్రీ ఖురేషీ ఖండించారు.

రైల్వేలు డెమరేజ్ చార్జీలు చార్జీలను పెంచినప్పటికీ-వర్తకులు సరుకులను వాగన్లనుండి దింపుకొనకుండా, గూడ్స్‌షెడ్‌లోని తమ సరుకులను తీసుకొని పోకుండా జాప్యం చేస్తున్నారనీ, ఢిల్లీలో అలాజాప్యం చేస్తున్న వర్తకుల పేర్లను ఢిల్లీ చీఫ్ ఎక్జిక్యూటివ్ కౌన్సిలర్‌కు పంపామనీ, ఇతర రాష్ట్రాలలోకూడా వర్తకులు సత్వరంగా సరకులను వాగన్లనుండి దింపుకొనేట్లుచూడాలని రైల్వేమంత్రిత్వశాఖ రాష్ట్ర ప్రభుత్వాలను కోరిందనీ శ్రీ ఖురేషీ చెప్పారు. తప్పనిసరి అయితే రైల్వే నిబంధనలలో మార్పులకూడా చేస్తామని ఆయన అన్నారు.

## గుజరాత్‌లో రాష్ట్రపతిపాలన మరిఆరు నెలలు కొనసాగింపు

న్యూఢిల్లీ, ఆగస్టు 24 (పి టి ఐ)

గుజరాత్‌లో రాష్ట్రపతిపాలనను సెప్టెంబర్ 11వ తేదీ తరువాత మరి ఆరునెలలు పొడిగించడానికి ఉద్దేశించిన తీర్మానాన్ని కేంద్రహోంమంత్రి శ్రీదీక్షిత్ రాజ్యసభలో పవేశపెడుతూ రాజ్యాంగ యంత్రాంగం సంక్షోభావధిలో తిరిగి మామూలుస్థితికి తీసుకొనివచ్చడం సాధ్యంకాగలదని అన్నారు

కపాలు గరవమిగిల్చిన [illegible] రాష్ట్రంలో ఇప్పుడు శాంతిభద్రతల పరిస్థితి మెరుగవుతున్నదనీ గుజరాత్‌లో రాష్ట్రపతిపాలన పవేశపెట్టిన తరువాత సాధించిన విజయాలను గురించి శ్రీ దీక్షిత్ వివరిస్తూ విద్యాసంస్థల కార్యకలాపాలను తిరిగి మామూలు స్థితికి తెచ్చి కొనసాగిస్తున్నారనీ, పరీక్షలు శాంతియుతంగా నిర్వహించగలిగారని చెప్పారు రాష్ట్రంలో ఆహార పరిస్థితికూడా మెరుగవుతున్నదనీ [illegible] చెప్పారు.

## గంగానదికి వరదలు

[illegible]

## వి.వి. గిరి గౌరవార్థం తపాలా బిళ్ళ జారీ

న్యూఢిల్లీ, ఆగస్టు 24

శ్రీ వి. వి. గిరి గౌరవార్థం జారీ జేసిన పత్యేక తపాలా బిళ్ళను రాష్ట్రపతి శ్రీ ఫకరుద్దీన్ అలీ అహమ్మద్ నేడు రాష్ట్రపతి భవన్‌లో విడుదల చేశారు.

ఈ పత్యేకతపాలా బిళ్ళ ఉన్న అల్బమ్‌ను కమ్యూనికేషన్ల మంత్రి శ్రీ బహ్మానంద రెడ్డి రాష్ట్రపతికి బహూకరించారు.

ఆ తరువాత శ్రీ బహ్మానందరెడ్డి యీ పత్యేక తపాలాబిళ్ళను శ్రీ వి. వి. గిరికి బహూకరించారు.

శ్రీ గిరి సేవలను దేశం మరచిపోదని రాష్ట్రపతి శ్రీ అహమ్మద్ అన్నారు.

## ప్రభుత్వం గైకొన్న చర్యలు ద్రవ్యోల్బణం అరికట్టలేవని మాజీ ఆడిటర్ జనరల్ విమర్శ

న్యూఢిల్లీ, ఆగస్టు 24 పి టి ఐ

గుపధనాన్ని గూర్చి స్వర్ణందంగా వెల్లడించడానికి అవకాశం కల్పిస్తూ ప్రభుత్వం మరో పథకం పకటించాలని మాజీ కంట్రోలర్, ఆడిటర్ జనరల్ శ్రీ ఎన్ రంగనాథన్ నేడు రాజ్యసభలో సూచించారు అదాయం పన్ను శాఖ అధికారుల దాడులు జరపడం నోటీసుల ఏర్పాటుద్వారా ఇప్పటికే భీతికలిగించారనీ, ప్రభుత్వం ఈ పరిస్థితిని వినియోగించుకొని యీ పథకం పకటించాలని ఆయన అన్నారు

కేంద్ర ఆర్థిక బిల్లుపై రాజ్యసభలో చర్చను పారంభిస్తూ ఐదు శతాబ్దాలు లోపుగు పథన, కిలబాలందిగా యీ పథకాన్ని అవకాశంగా తీసుకొని స్వచ్ఛందంగా వెల్లడి చేయగల వని ఆయన అన్నారు.

కేంద్ర ఆర్థిక బిల్లులోని, దాని [illegible] పరచడానికి జారీ చేసిన ఆదేశాలు కారణంగా దేశంలో ద్రవ్యోల్బణ పెరుగుదలను అరికట్టలేవని శ్రీ రంగనాథన్ అన్నారు పేద వర్గాలపై పన్నుల భారం [illegible] పూర్తిగా [illegible] పెరుగుతూ వస్తున్నప్పటికీ ధరలు పెరుగుతూ పోతున్నాయనీ [illegible] అధికభారాన్ని [illegible] అన్నారు.

ఉద్యోగుల వేతనాలలో కొంతభాగాన్ని నిర్బంధ డిపాజిట్ పథకంలో జమచేయాలంటూ ప్రభుత్వం [illegible] పన్నులు వసూలు చేయడం [illegible] యిందుకు ఇవ్వాలని శ్రీ రంగనాథన్ కోరారు. ఉత్పత్తిని పెంచడానికి పోత్సాహాలు ఇవ్వడంతోపాటు కొన్ని రకాల తింపుళ్ళను కూడా సడలించాలని ఆయన అన్నారు.

## రాష్ట్రంలో 10 లక్షల మందికి కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు

### నగర సభలో రాజమల్లు వివరణ

(ఆంధ్రభూమి పతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 24

దేశంలో జనాభా పెరుగుదలను అరికట్టడానికి గట్టి చర్యలు గైకొనవలసిన అవసరతను గూర్చి ఆరోగ్యమంత్రి శ్రీ కె రాజమల్లు నేడిక్కడ ఉద్ఘాటించారు

నేడు సాయంత్రం ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో పపంచ జనాభా పెరుగుదల నిరోధక వారోత్సవాలను పారంభిస్తూ, దేశంలో జనాభా పెరుగుదల [illegible] ఉన్నదని కుటుంబ నియంత్రణ కార్యక్రమాలపై పభుత్వం సాలు [illegible] ఖర్చు చేస్తున్నదని మంత్రి చెప్పారు.

రాష్ట్రంలో ఇంతవరకు 10 లక్షల మందికి కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు నిర్వహించడం జరిగింది [illegible] యిందుకు ఇవ్వాలని శ్రీ రంగనాథన్ కోరారు. ఉత్పత్తిని పెంచడానికి పోత్సాహాలు ఇవ్వడంతోపాటు కొన్ని రకాల తింపుళ్ళను కూడా సడలించాలని ఆయన అన్నారు.

శ్రీమతి [illegible]

## సైకిళ్ళపై ఇద్దరి ప్రయాణం అనుమతిస్తూ ఉత్తర్వు

(ఆంధ్రభూమి పతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 24

నగరంలో సైకిళ్ళపై ఇద్దరిచొప్పున ఎక్కి వెళ్లడం ఈనాటి వరకు పరిగణించరు ఈ విషయంలో రాష్ట్ర పభుత్వం విన్నూత్న పోలీసులకు ఉత్తర్వు లిచ్చింది

డబుల్ రైడింగ్ కేసులు ఇకపై పట్టుకొనవద్దని ఉత్తర్వులు ఇచ్చినట్టు పోలీస్ డిప్యూటీకమిషనర్ శ్రీ ఎమ్ వి భాస్కర్ రావు తెలియజేశారు

రాత్రిపూట లైటులేకుండా విళ్లే సైకిళ్లను మాత్రం పట్టుకుంటారు.

ఇటీవల విధానసభలో పలువురు సభ్యులు ఈ విషయాన్ని ప్రస్తావనకుతెస్తూ ధరలు విపరీతంగా పెరిగిపోయిన ఈ రోజుల్లో అతికక్కువ ఖర్చుతో రవాణాకు అనుకూలించే సైకిళ్ళపై ఇద్దరిచొప్పున ప్రయాణం చేయడాన్నిగాని, సైకిళ్ళకు లైట్లు లేకుండా ఉండడాన్నిగాని వేరంగా పరిగణించరాదని విజ్ఞప్తి చేశారు

ఈవిషయాలను తప్పక పరిశీలించి తగు ఆదేశాలు తీసుకుంటామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు.

గత సంవత్సరం యువజన కాంగ్రెస్ ఈవిషయంలో పభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ చోళవారి అన్నాక్షలాపాలో సైకిళ్ళపై ఇద్దరికి అందేవారని యిబ్బందులపాలు కాకుండా ఉండేందుకు సైకిళ్ళపై ఇద్దరు [illegible] సైకిళ్ళకు లైట్లు లేకుండా ఉండేలా నేరంగా పరిగణించకుండా ఉండాలని కోరింది

దేశం మొత్తంలో అతి ఎక్కువగా 5 లక్షల మందిపైగా సైకిళ్ళపై ఆదారపడి ఉన్న నగరం ఇదే పభుత్వ నిర్ణయం పట్ల సైకిళ్ళపై ఆదారపడి యున్నవారందరూ నేడు సాన్నాస్త్ర పకటించారు.

## భద్రాచల దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌కు సగదు బహుమతి

భద్రాచలం, ఆగస్టు 24 (పి.టి.ఐ.)

భద్రాచల సీతారామస్వామి దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీ సి. నాగిరెడ్డి దేవస్థానం అభివృద్ధికి చేసిన కృషికి గుర్తింపుగా రాష్ట్ర పభుత్వం ఆయనకు 5 వందల రూపాయల నగదు బహుమతిని అందజేసింది.

శ్రీ నాగిరెడ్డి 20లక్షల విలువైన వెయ్యి ఎకరాల దేవస్థానం భూములను ఆక్రమణలనుండి తిరిగి దేవస్థానం ఆధీనంలోనికి తెచ్చారు పాలుకు 5 లక్షలు ఉండే దేవస్థానం ఆదాయాన్ని 20 లక్షలకు పెరిగేటు కృషిచేశారు

పభుత్వ దేవాదాయాశాఖ చరిత్రలో ఆ ఆధికారికి నగదు బహుమతి ఇవ్వడం పప్రథమం.

## పంచాంగం

ఆదివారం—ఆగస్టు 25

స్వస్తిశ్రీ చాంద్రమాన ఆనందనామ సంవత్సర అధిక భాద్రపద శుక్ల అష్టమి ఉదయం గం 9.37 నిల వరకు, తదుపరి నవమి అనూరాధ మధ్యాహ్నం గం 2.27 నిల వరకు, తర్వాత జ్యేష్ఠ వర్జ్యం రాత్రి గం 8.48 నిలనుండి గం 10.28 నిల వరకు

దినమంతయూ సర్వ సాధారణముగా అశుభము

ఉదయము ప్రయాణములకూ, ఉద్యోగ ప్రయత్నములకూ గృహ వసతియందు మార్పులకూ అశుభము

మధ్యాహ్న సాయంసమయములు వ్యాపారపు ఒప్పందములకూ, క్రీడారంగ సంబంధ వివయములకూ, బహిరంగ సభలకూ శుభము కాదు

వ్యాపార రంగం:- వెండి బంగారములు స్టాకులు షేరు ధర తగును మూనెలు మానెగింజలు, పత్తి, ఆనపనారి యథాతథముగా నుండును.

# ఆంధ్రభూమి

ఆదివారం, ఆగస్టు 25

## అంతులేని సంక్షోభం

పార్లమెంటులో మొన్న శుక్రవారం నాడు ఆర్థికశాఖ స్టేట్ మంత్రి ప్రవేశ పెట్టిన అనుబంధ పద్దులను, ఇచ్చిన వివరణలనూ కొంచెం శ్రద్ధగా గమనించాలి:- వాటిని తరచిచూస్తే ఒక విషాద సత్యం ప్రస్ఫుటంగా కనపడుతుంది:- కేంద్ర ప్రభుత్వ ఆర్థిక స్థితి చాలా విషమంగా పరిణమించింది:- ఆర్థిక వ్యవహారాలపై పాలకులకు పూర్తిగా అదుపు తప్పింది:- ప్రస్తుతం వాళ్లు అయోమయంలోపడి కొట్టుకొంటూ పైకి మాత్రం గాంభీర్యంగా ప్రకటనలు చేస్తున్నారు:- చవాన్‌గారి సప్లిమెంటరీ బడ్జెటు పన్నుల ప్రతిపాదన ద్వారా కేంద్రానికి ఈ ఆర్థిక సంవత్సరాంతంలోగా అదనంగా 123 కోట్ల రూపాయలు లభించబోతున్నా సంవత్సరాంతానికి 267 కోట్ల 70 లక్షల లోటు వస్తుంది:- ఈ ఆర్థిక సంవత్సరంలో ఎట్టి పరిస్థితులలోనూ 126 కోట్ల రూపాయలకు మించకండా కట్టుదిట్టం చేస్తానని చవాన్‌గారు లోగడ ఇచ్చిన హామీ గాలికి ఎగిరిపోయింది:- చవాన్‌గారు ప్రస్తుతం ఎటూ తోచనిస్థితిలో ఉన్నారు:- బడ్జెటు అంకెలూ గణాంక వివరాలూ నిజానికి విసుగు కలిగిస్తాయి. వాటికి అర్థం ఏనాడో పోయింది:- అంకెలు ఎన్నడూ సరిగా ఉండవు:- అన్నీ గురికి బారెడు దూరంలో ఉండి అంచనాలు తప్పుతూ ఉంటాయి:- అవి యదార్థాన్ని ప్రతిబింబించవు సరిగదా కట్టుకథల స్థితికి దిగజారాయి:- అయినప్పటికి వాటిని స్థూలంగానైనా పరిశీలించడం తప్పదు గదా!

కేంద్రం చేసే అంకెలగారడీ చాలా విచిత్రంగా ఉంది:- మొన్న ప్రవేశ పెట్టిన అనుబంధ పద్దుల ప్రకారం 352 కోట్ల 70 లక్షల అదనపు ఖర్చులకోసం ప్రభుత్వం డిమాండు పెట్టింది - మొత్తం ఖర్చులు అంతవరకే పరిమితం కావు - కేంద్ర సిబ్బందికి ఇవ్వవలసిన అదనపు జీతపు భత్యం 112 కోట్ల రూపాయలవుతుంది:- దాన్ని కూడా చేరిస్తే మొత్తం అదనపు ఖర్చు 464 కోట్ల 70 లక్షలవుతుంది:- ఇంత డబ్బు ఎక్కడనుండి వస్తుంది? అదనపు సుంకాల ద్వారా వసూలవుతున్న ఆర్థిక సంవత్సరాంతానికి 123 కోట్ల రూపాయలు వసూలవుతాయని అంచనా:- పథకం:- భర్తీచేయవలసిన తరుగు ఇంకా 341 కోట్ల 70 లక్షలు ఉంది:- ఇంత పెద్ద తరుగు పూడ్చడం ఎలాగ? ప్రభుత్వంవారు చాలా శాస్త్రీయకగా ఒక హామీ ఇచ్చేశారు:- ప్రణాళికేతర, ప్రణాళిక వ్యయాలలో 200 కోట్ల రూపాయలు సునాయాసంగా పొదుపు చేస్తారట:- చెప్పడం సులభం:- ఇలా చాలాసార్లు హామీఇచ్చారు:- ఆచరణలో మాత్రం ప్రభుత్వం ఖర్చులు అనుక్షణం పెరుగుతూంటాయిగాని తరిగే ప్రశ్న లేదు:- సరే పోనీ మాట వరుసకు సర్కారు హామీని విశ్వసించినా ఇంకా 140 కోట్ల 70 లక్షల రూపాయల లోటుమిగులుతుంది:- దానికి కిందటి ఫిబ్రవరిలో అంచనా వేసిన 126 కోట్ల రూపాయల లోటు చేరిస్తే వెరసి 267 కోట్ల 70 లక్షల రూపాయలు అవుతుంది

అయినా ఫరవా లేదంటుంది ప్రభుత్వం:- మూడు పద్ధతుల ద్వారా ఈ లోటును చాలవరకూ భర్తీ చేస్తుందట:- (1) పన్నుల వసూళ్ల కార్యక్రమాన్ని ఉధృతం చేయడం (2) ప్రణాళికేతర వ్యయంలో కోత పెట్టడం:- (3) ప్రభుత్వ పరిశ్రమలలో వస్తున్న నష్టాలను తగించడం:- ఇవన్నీ ఉత్తుత్త కబుర్లు:- ఆచరణ రూపందాల్చడం అసాధ్యం:- ప్రజలను మభ్యపెట్టడానికి ఇలా చెబుతూంటారు:- సుమారు 465 కోట్ల రూపాయల తరుగులో 338 కోట్ల రూపాయలను భర్తీ చేస్తామని ప్రగల్భాలు పలకడం చూస్తే నవ్వూ, విచారమూ రెండూ కలుగుతాయి:- పన్నుల వసూళ్ల కార్యక్రమాన్ని ఉధృతం చేయడం ప్రభుత్వానికి అసాధ్యం:- కిందటి పదమూడవ తేదీన శ్రీ కె ఆర్. గణేశ్‌గారు రాజ్యసభలో కొన్ని విషయాలు వెల్లడించారు:- 1974 వ సంవత్సరం మార్చి నెల అంతానికి ఆదాయం పన్ను బకాయిలు 815 కోటరూపాయలని ఆయనే అంగీకరించారు:- ఇవి రికార్డులలో నమోదు అయిన వ్యక్తులూ, సంస్థలూ ఎగకొడుతున్న బకాయిలు:- ఆదాయం పన్నుశాఖ వారి దృష్టికి రాకండా రికార్డులలో ఎక్కకండా పన్నులు తప్పించుకొంటున్న ధనవంతులు లక్షల సంఖ్యలో ఉన్నారు:- ఈ మధ్యన, అనగా జూన్ నెలాఖరువరకూ ఆదాయం పన్ను అధికారులు అనేకచోట్ల జరిపిన 108 దాడుల ద్వారా ఒకకోటి 53 లక్షల ఆస్తిపాస్తులను జప్తు చేసినట్లు మంత్రిగారు ప్రకటించారు:- దీన్నే కొండనుతవ్వి ఎలుకను పట్టడమంటారు. దేశంలో ప్రతినెలా వందలకోట్ల రూపాయల సల్లధనం సృష్టించబడుతున్నది:- స్మగ్లింగ్ బెడద వల్ల ప్రభుత్వానికి నెల నెలా కొన్ని వందల కోట్ల రూపాయల కస్టమ్స్ పన్ను దక్కకండా పోతున్నది:- వాటన్నిటినీ వదిలేసి చవాన్‌గారు కేంద్ర బడ్జెటులో లోటుతోనూ తరుగులతోనూ కుస్తీ పడుతున్నారు:- 460 కోట్ల రూపాయలలోటును భర్తీ చేయడంకోసం ప్రజా సామాన్యం మీద విపరీతమైన పన్నులు వేస్తున్నారు:- డబ్బు చాలకపోతే మళ్ళీ ఇంకొక సప్లిమెంటరీ బడ్జెటును కేంద్రం ప్రవేశ పెట్టవచ్చునని అభిజ్ఞుల ద్వారా తెలుస్తున్నది

లాభంలేదు, తమ ఆర్థిక స్థితిగతులమీద జాతీయ ఆర్థిక పరిణామాలమీద కేంద్ర ప్రభుత్వానికి పూర్తిగా స్వాధీనం తప్పింది - నల్లధనాన్ని సంమ్మవ్యతిరేక శక్తుల స్వైరవిహారాన్ని పూర్తిగా వదిలేసి సామాన్య మధ్య తరగతులనుండి డబ్బు గుంజి లోటు భర్తీ చేసుకోవడానికి కేంద్రం సంకల్పించినంతకాలం దేశంలో ఆర్థిక సంక్షోభం ఇంకా ఎక్కువవుతుంది:- కేంద్ర ఆర్థిక శాఖను నిర్వహిస్తున్న మాన్యులు తమ అసమర్థతనూ, నిర్లక్ష్యాన్ని పూర్తిగా రుజువు చేసుకొంటున్నారు:- ద్రవ్యోల్బణాన్ని అసమంజసంగా ఎక్కువచేస్తున్నారు:- దేశం ఇంకా ఆర్థికంగా అధోగతి పాలవుతున్నది:- ఈ పరిణామం చివరకు ఎక్కడికి దారితీస్తుందో తలచుకుంటే నిరాశ్చర్యులంచేస్తుంది

# పైలట్లతో వివాదంలో ఎయిర్ ఇండియాకు ప్రభుత్వం మద్దతు

న్యూఢిల్లీ, ఆగస్టు 24 (పి టి ఐ)

ఎయిర్ ఇండియా యాజమాన్యానికి 180 మంది పైగా ఉన్న పైలటుకూ మధ్య ఏర్పడిన వివాదంలో యాజమాన్యానికి పూర్తి మద్దతును నేడు ప్రభుత్వం ప్రకటించింది

పైలట్లు 28 రోజులుగా సమ్మెకొనసాగిస్తున్నారు ఈ సమ్మె చట్టవిరుద్ధమని ప్రకటించాలని ఎయిర్ ఇండియా యాజమాన్యం చేసిన విజ్ఞప్తులను ప్రభుత్వం తోసిపుచ్చిందని కొన్ని పత్రికల్లో వెలువడిన వార్తలనుకూడా ప్రభుత్వం నేడు ఖండించింది

పౌరవిమానయాన మంత్రి శ్రీ రాజబహదూర్ నేడొక ప్రకటనచేస్తూ ఎయిర్ ఇండియా పైలట్ల సమ్మెపూర్తిగా చట్టవిరుద్ధమని ప్రభుత్వం భావిస్తున్నదని తెలియజేశారు ఈ విషయాన్ని గురించి పత్రికలకు ప్రకటన చేయవలసిన అవసరం కూడా లేదని ఆయన అన్నారు

చట్టవిరుద్ధమైన సమ్మెకు దిగటంద్వారా పైలట్లు చట్టరీత్యా చర్యలకు తమను బాధ్యులుగా చేసుకుంటున్నారని ఆయన అన్నారు

పూర్వం అమలులో ఉన్న విమానయాన నిధి ధనాల కింద మాత్రమే తాము సంప్రదింపులకు వస్తామని పైలట్ సంఘం నాయకులు చిన్న ప్రకటిస్తేనప్పటికీ ఆయన అసంతృప్తి వ్యక్తంచేశారు

1974 ఆగస్టు 15 ముందున్న విధానాలను ఎయిర్ ఇండియా తిరిగి ప్రవేశపెట్టే పక్షంలేదని మంత్రి శ్రీ రాజబహదూర్ నేటి ప్రకటనలో స్పష్టంచేశారు

## వి. వి. గిరికి వీడ్కోలు

(1వ పేజీ తరువాయి)

కులు గౌరవవందనం సమర్పించారు. అనంతరం కేంద్ర మంత్రులతో ఆయన కరచాలనం చేసారు అతరువాత ముకుళిత హస్తాలతో ఆయనకు వీడ్కోలుచెప్పడానికోసం వచ్చిన వేలాదిమంది ప్రజల వద్ద సెలవు తీసుకున్నారు.

భారీ పరిశ్రమల మంత్రి శ్రీ డి. ఎ పాయ్ శ్రీ గిరి వెంట వెళ్ళారు

బెంగుళూరులో స్వాగతం

బెంగుళూరు — శ్రీ వి.వి. గిరి ప్రత్యేక విమానంలో ఇక్కడకు వచ్చినప్పుడు కర్ణాటక గవర్నర్‌కు, శ్రీ సుబ్బాడియా, ముఖ్యమంత్రి అర్స్ ప్రభృతులు ఆయనకు హార్దికంగా స్వాగతం చెప్పారు

గౌరవవందనం స్వీకరించిన అనంతరం శ్రీ గిరి విమాన సిబ్బందితో కరచాలనం చేసారు అతరువాత జయనగర్‌లోని నివాస గృహానికి వెళ్ళారు అక్కడ శ్రీమతి సరస్వతి గిరి ఇచ్చిన తేనీరు పుచ్చుకుని శ్రీ టి ఏ పాయ్ గవర్నర్ ప్రభృతుల సెలవు తీసుకున్నారు.

## డెటొనేటర్స్ ఫ్యాక్టరీ ప్రమాదంలో నలుగురికి గాయాలు

హైదరాబాద్, ఆగస్టు 24

కూకట్‌పల్లిలోని డెటొనేటర్స్ కర్మాగారంలో గత 18వ తేదీన జరిగిన ప్రమాదంలో గాయపడిన నలుగురు కార్మికులు ఇ.ఎస్.ఐ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు

తెలంగాణా ఉపాధ్యాయుల సంఘ సనత్‌నగర్ శాఖ కార్యదర్శి శ్రీ ఎస్ బి కేశుగోపాలాచార్యుల సోదరుడు శ్రీ జగన్నాథం ఈ ప్రమాదంలో రెండు చేతులు, ఒక కన్ను కోల్పోయారు.

## నగర కార్పొరేషన్ ఆధ్వర్యాన ప్రకాశం జయంత్యుత్సవాలు

హైదరాబాద్, ఆగస్టు 24

హైదరాబాద్ నగర పురపాలకసంఘం ఆధ్వర్యాన "ఆంధ్రకేసరి" ఉంగుటూరి ప్రకాశం జయంతి ఉత్సవాలు ఇక్కడ జరిగాయి

## సైదాబాదు రామాలయం ట్రస్టుబోర్డు నియామకం

హైదరాబాద్, ఆగస్టు 24

శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం (సైదాబాద్ కాలనీ) ట్రస్టుబోర్డు సభ్యులుగా శ్రీ సుంకపురి రఘుపతిరావును శ్రీ జి నరసయ్య (కల్పనా కాత్‌స్టోర్స్) బి పయిటర్ శ్రీ వెంకట శేషారెడ్డి నియమించారు దేవాదాయశాఖ జంటనగరాల అసిస్టెంట్ కమిషనరు శ్రీ ఎ యస్ చారి ఉత్తర్వులు జారీ చేశారు

గత సంవత్సరం ఏప్రిల్‌నుండి ఆలయ పునరుద్ధరణ కార్యక్రమం నిర్విరామంగా జరుగుతున్నది గర్భగుడి అర్ధమండపం రాతి కట్టడం మూడువంతుల పని పూర్తి అయింది. భక్తులు సమర్పించే విరాళాలతో ఆలయ పునరుద్ధరణ కార్యక్రమాన్ని త్వరలో పూర్తిచేయాలని ట్రస్టు బోర్డు సభ్యులు కాలనీవాసులు గట్టి సంకల్పంతో ఉన్నారు

## పారిశ్రామిక సంస్థల క్రీడాకారుల సంఘం

సికింద్రాబాద్, ఆగస్టు 24

ఆంధ్ర ప్రదేశ్ పారిశ్రామిక సంస్థల క్రీడాకారులు క్రీడా సంఘాన్ని ఏర్పాటు చేసుకొన్నారు

నేషనల్ బ్రదర్ క్లబ్ సికింద్రాబాద్ శ్రీ ఉద్యోగి జి సత్యనారాయణ ఒక పత్రికలో ఈ విషయాన్ని తెలియజేస్తూ బ్రదర్ క్లబ్ ఆవరణలో ఈ నెల 26వ తేదీన పారిశ్రామిక సంస్థల క్రీడాకారుల సమావేశం జరుగుతుందని పేర్కొన్నారు.

# నగరంలోనేడు

ఉదయం 11 గంటలకు బర్కత్‌పురాలోని వీరశైవ విద్యార్థి వసతి గృహంలో "శివానుభవ గోష్ఠి".

* * *

వైదిక ధర్మ ప్రచార సమితి సత్సంగం మాదన్న పేటలో శ్రీ కె. పురుషోత్తమరెడ్డి గృహంలో ఉదయం 8 గంటలకు జరుగుతుంది బృహత్ యజ్ఞం అనంతరం పండిత మున్నాలాల్ మిశ్రా జి నోపదేశం పండిత వందే మాతరం వీరభద్రరావు ప్రవచనం జరుగుతాయని సమితి సహాయకార్యదర్శి శ్రీ జి. యాదగిరి తెలుపుతున్నారు

# రాష్ట్రపతిప్రమాణస్వీకారం

(1వ పేజీ తరువాయి)

కుంటూ గాంధీమహాత్ముని నాయకత్వాన ఆయన ప్రధాని అనుదరుడైన జవాహర్ లాల్ నెహ్రూ సర్దార్ పటేల్, మౌలానా ఆజాద్ నాయకత్వాన సాగిన జాతీయోద్యమంలో పాలొనడంద్వారా తన రాజకీయ జీవితం ప్రారంభమైనదని చెప్పారు నలభై సంవత్సరాల రాజకీయ జీవితంలో పార్లమెంటు, సోషలిస్ట్, సెక్యులరిజం లక్ష్యాలకు శక్తివంచనలేకుండా కృషిచేశానని ఇప్పుడు చేపట్టిన గురుతర బాధ్యతల నిర్వహణలో ప్రజల సహకారాన్ని తనకు బలమని శ్రీ అహమద్ చెప్పారు

సాయంత్రం పార్లమెంటు హాలులో ప్రమాణస్వీకారం చేసిన రాష్ట్రపతులలో శ్రీ అహమద్ రెండవవారు. ప్రథమరాష్ట్రపతిగా ఎన్నికైన డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ సాయంత్రం పార్లమెంటు హాలులోనే పదవీస్వీకార ప్రమాణం చేశారు మిగతా రాష్ట్రపతుల ప్రమాణస్వీకారోత్సవం పార్లమెంటు సెంట్రల్ హాలులో జరిగింది

శ్రీ ఫకరుద్దీన్ అలీ అహమద్ అధికారాలాంధనాలతో ఊరేగింపుగా దర్బారు హాలులో ప్రవేశించారు అక్కడనున్న ఉదారంగు తలపాగాలు ధరించిన ఇద్దరు ఎడ్డీసీలు ఊరేగింపు అగ్రభాగాన నడిచారు వారి వెనుక సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ ఎ ఎన్ రే లోక్‌సభ స్పీకర్ శ్రీ జి ఎస్ ధిల్లాన్, రాష్ట్రపతి పదవిచేపట్టబోతున్న శ్రీ ఫకరుద్దీన్ అలీ అహమద్ ఉపరాష్ట్రపతి శ్రీ జి ఎస్ పాఠక్ ఉన్నారు వారి వెనుక పదవీ విరమణ చేసున్న రాష్ట్రపతి శ్రీ వి వి. గిరి మిలటరీ సెక్రటరీ వెంటరాగా వచ్చారు

శ్రీ ఫకరుద్దీన్ అలీ అహమద్, శ్రీ వి వి గిరి ఆసీనులైన కుర్చీల వెనుక అలయముద్ర రంగులో బుద్ధ భగవాను శిలా విగ్రహం ఉన్నది దర్బారుహాలు విద్యుద్దీపాల కాంతిలో దేదీప్యమానంగా వెలిగింది

బ్యాండుబృందం జాతీయ గీతాలాపన అనంతరం, హోమ్ మంత్రిత్వశాఖ కార్యదర్శి శ్రీ ఎన్ ముఖర్జీ పదవీ విరమణ చేసున్న రాష్ట్రపతి శ్రీ వి వి గిరి అనుమతి పొంది చీఫ్ ఎలక్షన్ కమిషనర్ పఠనను చదివారు శ్రీ ఫకరుద్దీన్ అలీ అహమద్ రాష్ట్రపతి పదవికి ఎన్నికైనట్లు తెలుపుతున్న చీఫ్ ఎలక్షన్ కమిషనర్ పఠనను తొలత హిందీలోను, అతరువాత ఇంగ్లీషులోను శ్రీ ముఖర్జీ చదివారు

అతరువాత ప్రధాన న్యాయమూర్తి శ్రీ రే వేదికపైకి పోయి, శ్రీ ఫకరుద్దీన్ అలీ అహమద్‌కు ఎదుటవైపున నిలుచున్నారు. ఆయన మొదట హిందీలోను, అతరువాత ఇంగ్లీషులోను శ్రీ ఫకరుద్దీన్ అలీ అహమద్ చేత పదవీస్వీకార ప్రమాణం చేయించారు. ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత శ్రీ అహమద్ శ్రీ గిరి పరస్పరం స్థానాలను మార్చుకొని ఆసీనులయ్యారు

ప్రమాణ స్వీకారం దివ్యంగా 81 శతఘ్నులను పేల్చారు

శ్రీ ముఖర్జీ శ్రీ ఫకరుద్దీన్ అలీ అహమద్ అనుమతిపొంది రాష్ట్రపతి పదవికి ఆయన ఎన్నిక ప్రమాణస్వీకారం గురించి పఠించారు

ఆపిదట నూతన రాష్ట్రపతి తొలుత హిందూస్తానీలోను అతర్వాత ఇంగ్లీషులోను పసంగించారు

ప్రమాణస్వీకారోత్సవానంతరం శ్రీ అహమద్ శ్రీ వి వి గిరితో కలిసి, ఊరేగింపుగా అశోకహాలుకు వెళ్ళారు ఉపరాష్ట్రపతి ప్రధాని ఇతర ప్రముఖులు మిటుదిగవచ్చి, రాష్ట్రపతి భవనం ప్రాంగణం చేరారు

శ్రీ గిరి సెలవు తీసుకొని, తమ నివాస మందిరానికి తిరిగి వెళ్ళనుండగా, రాష్ట్రపతి శ్రీ అహమద్ అరు గురాలజగీలో రాష్ట్రపతి భవనం ప్రాంగణం చేరారు. రాష్ట్రపతి అంగరక్షకులు ఇద్దరు అశ్వారూఢులు జగికిముందు వచ్చారు

వందన స్వీకారవేదికవద్ద రాష్ట్రపతి శ్రీ అహమద్‌కు ఉపరాష్ట్రపతి శ్రీ పాఠక్ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ స్వాగతం చెప్పారు

తరిది సాయుధబలాలకు చెందిన సైనికులు సమర్పించిన గౌరవవందనం స్వీకరించినమీంట రాష్ట్రపతి శ్రీ అహమద్ మిలటరీ సెక్రటరీ వెంటరాగా టాపులెక్కారు లో రాష్ట్రపతి నివాసమందిరానికి వెళారు

## ప్రతిపక్ష సభ్యులు గైర్ హాజర్

నూతన రాష్ట్రపతి శ్రీ ఫకరుద్దీన్ అలీ అహ్మద్ ప్రమాణస్వీకారోత్సవానికి ప్రతిపక్ష సభ్యుల హాజరుకాలేదు ఒకే ఒక కాంగ్రెసేతరసభ్యుడు గుజరాత్‌నుండి ఇండిపెండెంట్‌గా ఎన్నికైనా శ్రీ పి జి. మావలంకర్ ఈ ఉత్సవాలలో పాల్గొన్నారు.

మార్క్సిస్టు పార్టీవారు ఈ ఉత్సవాన్ని బహిష్కరిస్తున్నట్లు ముందే ప్రకటించారు. కాని మిగతా ప్రతిపక్షాలుకూడా గైర్‌హాజరయినారు. కొందరు ప్రతిపక్ష నాయకులు నగరంలోనే లేకుండా ఎక్కడికో వెళ్లిపోయారు.

## మూర్ఛపోయిన అధికారి

రాష్ట్రపతి భవన ప్రాంగణంలో రాష్ట్రపతి తిరిగబలాల గౌరవవందనాన్ని స్వీకరించడానికి కొద్దినిముషాల ముందు ఈలలకు నాయకత్వం వహిస్తున్న లెఫ్టినెంటు కర్నల్ కమాండర్ కాసురాజు మూర్ఛపోయారు

దేహంలో ఇడాన్ని ధరించి నిలుచుగా నుంచిఉన్న కమాండర్ రాజు పక్కకు వాలిపోతూఉండడంచూచిన మరో సైనికాధికారి వెంటనే అతనికి ఆసరా ఇచ్చి బెల్టు నీడలోని తీసుకొనివెళ్ళి పడుకోబెట్టాడు.

## బ్రిటిష్‌రాణి సందేశం

బ్రిటిష్‌రాణి ఎలిజబెత్ నేడు రాష్ట్రపతి ఫకరుద్దీన్ అలీ అహ్మద్‌కు శుభాకాంక్షలు పంపుతూ " మీ పదవీకాలం సుఖసంతోషాలతో విజయవంతంగా సాగుతుందని ఆశిస్తున్నాను" అని అన్నారు.

తమిళనాడు గవర్నర్ శ్రీ కె. కె. షా, మధ్య ప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ పి.సి సేథీ కూడా రాష్ట్రపతికి శుభాకాంక్షలు పంపారు.

## అస్సామ్‌లో వరదలు

గౌహతి, ఆగస్టు 24 (పి టి ఐ)

అస్సామ్ ఎగువ ప్రాంతంలో గత రెండు రోజులుగా భారీవర్షాలు పడటంతో నదులన్నీ పొంగాయి. వరదలవల్ల ఇంతవరకు 32 గ్రామాలు మునిగి పోయాయి కొన్ని ప్రాంతాలలో రోడ్డు కమ్యూనికేషన్లకు అంతరాయం కలిగినది

## గ్రహస్థితి

వృషభంలో కేతువు,
మిథునంలో, శని,
కర్కాటకంలో శుక్రుడు.
సింహంలో రవి బుధ, కుజులు
వృశ్చికంలో, రాహువు
కుంభంలో, గురుడు
వృశ్చికం, ధనుస్సు, మకర.
కుంభాలలో చంద్రుడు

### మేషం

(అశ్వని, భరణి కృత్తిక, 1:ఏ పిల్ 15–మే 14 మధ్య పుట్టిన వారికి):—

పనుల ఒత్తిడివల్ల మనస్సు కొంత చికాకు పొందక తప్పదు కాని మీరు వివిధ వివయాలలో మీరు ఆశించిన ఫలితాలను సాధించుకొన గలుగుతారు ఇతరుల నుండి మీరు తప్పక లభిస్తుందనుకున్న సహాయం సకాలంలో లభించక పోయినా మీరేమీ ఆందోళన చెందనవసరంలేదు తలవని తలంపుగా మీకు పరిచితులైన వారివల్ల మీ సమస్యలకు పరిష్కారం లభిస్తుంది ఆరోగ్య పరిస్థితి సామాన్యమైన తృప్తిని మాత్రమే కలగ జేస్తుంది బుధగురు వారాలలో మీ దేహికి అధికమైన మొత్తాలలో డబ్బు అందుతుంది కాని ఖర్చులు హెచ్చుగా ఉండడం వల్ల తగినంతగా నిలవ చేసుకొనే వీలుండదు.

### వృషభం

కృత్తిక 2,3,4, రోహిణి మృగశిర 1,2 మే 15 జూన్ 14 మధ్య పుట్టిన వారికి):

ఏ విషయంలోనూ ముందుకున్న ఉత్సాహం తర్వాత ఉండదు అందువల్ల చేయదలచుకున్న పనులు త్వరితగతిగా ముగించి వేయడమే మంచిది వ్యర్థ ప్రసంగాలతో, నిష్ప్రయోజన కార్యకలాపాలతో ఈ వారంలోని హెచ్చు భాగం గడిచి పోతుంది డబ్బుకు చెప్పుకో దగినంతగా కొరత ఉండదు కాని వచ్చినకున్న ఖర్చులు తప్పక పోవడం మనస్సుకు కొంత బాధ కలిగించవచ్చు. ఎక్కడో దీరకాయపీచు లాంటి బంధువులు మీకు వారసపడి మిమ్మల్ని ఇరకాటంలో పెడతారు ఆరోగ్యం విషయంలో తగు ముందు జాగ్రత్తలు తీసుకొనడం అవసరం

### మిథునం

(మృగశిర 3, 4, ఆర్ద్ర పునర్వసు 1, 2, 3, జూన్ 15 జూలై 14 మధ్య పుట్టిన వారికి):—

సాహిత్యమూ సంగీతమూ వేదాంత పసంగాలు ఈ వారంలో మీ మనస్సును హెచ్చుగా ఆకర్షిస్తాయి చేయవలసిన తొందర పనులు ఏమీ ఉన్నట్లు కనిపించవు ఉన్న కొద్ది పనులు సునాయాసంగా ముగిసిపోవడం మీ మనసుకు విశ్రాంతి నిస్తుంది మిమ్మల్ని ఆశయించినవారికి అంతో యింతో మీరు తప్పక సహాయపడగల్గుతారు మీ దేహికి రావలసిన డబ్బు సకాలంలో అందడంవల్ల చెప్పుకొనదగిన సమస్యలు ఈ వారంలో మీకు కనిపించవు కొన్ని ముఖ్యవివయాలలో మాత్రం భార్యాభర్తల మధ్య వాగ్వివాదం జరిగే సూచనలున్నాయి. ప్రయాణాలు లాభదాయకం అవుతాయి.

### కర్కాటకం

పునర్వసు 4, పుష్యమి, ఆశ్లేషజూలై 15 ఆగస్టు 14మధ్య పుట్టిన వారికి)

డబ్బు విరివిగా ఖర్చుచేసి సౌఖ్యాన్ని కొనుక్కోవలసి వస్తుంది. ఆరోగ్య రక్షణకు డాక్టర్ల బిల్లులు చెలించడం తప్పనిసరి కావచ్చు కుటుంబ వాతావరణం మీకు మనశ్శాంతినీ, ఉత్సాహాన్నీ అందజేసేదిగానే ఉంటుంది మీ తులవలమీకు లభించవలసిన సహాయం కొలది ఆలస్యంగానైనా అందుతుంది వృత్తులలో, వ్యాపారంలో ఏవో కొత్త సమస్యలు ఎదురౌతూనే ఉంటాయి కాని నిగూఢంతో వ్యవహరించడం ఒక్కటే అందుకు పరిష్కారమార్గం. ఉద్యోగాలలో మార్పులకై ప్రయత్నించడానికి ఇదిసమయం కాదు రాజకీయ నాయకులు తమ ప్రత్యర్థుల వల్ల హానికలుగకుండా జాగ్రత్త వహించాలి

### సింహం

మఘ, పుబ్బ ఉత్తర 1, ఆగస్టు 15 సెప్టెంబరు 14 మధ్య పుట్టినవారికి)

మీరు కష్టపడిపనిచేయడానికి వెనకాడక పోయినా, ప్రయత్నించిన కార్యాలు ఒకటోవకు రాకపోవడం వల్ల మీరు ఆందోళన చెందుతారు దూరకనే చికాకుపడుతుంటారు దనలోపంఉందా అనుకుని ఒక కారణం కావచ్చు. ప్రస్తుతంలో ప్రయాణాలు వాయిదా వేయడమే మంచిది స్వార్థంతోమీపనులనేరవేరుచిమ్మల్ని మెచ్చుకొన ప్రయత్నించేవారిని సాధ్యమైనంత దూరాన ఉంచడం మంచిది కోర్టు వ్యవహారాలలో రాజీ పద్ధతిని అనుసరించడమే ఉచితం వారాంతంలో మీకు వినా శుభవార్తలందగల వీలున్నది

### కన్య

ఉత్తర 2,3,4, హస్త చిత్త 1,2సెప్టెంబరు 15 అక్టోబరు 14 మధ్యపుట్టినవారికి

ఇరవాలో మీకు లభించిన ధనాన్ని ఎంతో పొదుపుగా వాడుకొనడం మీకు మంచిది [illegible] ఒత్తిడి చేస్తున్నా మళ్ళీ ఎక్కడో తెచ్చుకుందాంలే అనే ఉద్దేశ్యంతో చేతిలో ఉన్న డబ్బును ఖర్చు చేయడంకాని ఎంత అవసరం ఉన్నా మిత్రులను అర్థించడంకాని కూడదు తగాదాలు వచ్చినా తప్పించుకొని తిరిగడమే మంచిదికాని అహంభావ పరులతో కూడడం ప్రయోజనకారకాదు సాహిత్య కళారంగాలు మా ఉం మీకు అన్ని విధాల ఉత్సాహాన్నీ తృప్తినీ చేకూరుస్తాయి. ఆరోగ్యం విషయంలో శ్రద్ధ అవసరం.

### తుల

(చిత్త 3, 4 స్వాతి, విశాఖ 1,2,3 అక్టోబరు 15 నవంబరు 14 మధ్య పుట్టిన వారికి:

మంగళ బుధవారాలలో మీ దేహికి అధికమైన మొత్తాలలో డబ్బు అందుతుంది వృత్తులు వ్యాపారాలు విశేష లాభాలను సాధించి పెట్టగల్గుతాయి ఉద్యోగంలోఉన్నవారికి పదోన్నతి లభించే అవకాశం లేకపోలేదు నిరుద్యోగులుగా ఉన్నవారు తమకు వచ్చిన ఉద్యోగాన్ని చేపట్టే వీలున్నది మీ కుటుంబ మందలి వ్యక్తులకి విలువైన వస్తువులను కొనుగోలు చేస్తారు. సిరా సి సంవాదన ప్రయత్నాలు నెరవేరుతాయి కోర్టు వ్యవహారాలు అనుకూలంగా పరిష్కారం అవుతాయి రాజకీయ నాయకులు సమాజంలో తమ పలుకుబడిని పెంచుకొనగల్గుతారు

### వృశ్చికం

(విశాఖ 4, అనూరాధ, జ్యేష్ఠ నవంబరు 15 డిసెంబరు 14 మధ్య పుట్టిన వారికి)

పరిస్థితులు గడచినవారంకన్నా మెరుగుగానే ఉంటాయని చెప్పవచ్చు మీరు తలపెట్టుకున్న కార్యక్రమాలు చాలా భాగం విజయవంతం కాగలుతాయి ఈ విషయంలో ఉన్నత స్థాయిగల మీ మిత్రుల సహాయ సహకారాలు మీకు పూర్తిగా లభిస్తాయి ఉద్యోగంలో ఉన్నవారు తమ నేర్పరితనంతో పెఅధికారుల మెప్పును పొందగల్గుతారు వృత్తులు, వ్యాపారాలు మంచి లాభాలు సంపాదించి పెట్టగల్గుతాయి వారాంతంలో మీరేదగ్గర ప్రదేశానికైనా విహార యాత్రగా వెళ్ళే వీలున్నది. ప్రయాణాలు లాభదాయకమే కాగలవు

### ధనుస్సు

(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ, 1 డిసెంబర్ 15, జనవరి 18 మధ్య పుట్టిన వారికి:

ఎంత ప్రయత్నించినా పనులు మందకొడిగానే సాగుతాయి ఏదో చేయబోయినా అడ్డగుడుగునా ఏవో అడ్డంకులు ఎదురవుతూ ఉండడం ఉత్సాహం నశిస్తుంది ఇతరులను చూచి అసూయపడడం మిమ్మల్ని మీరే తిట్టుకుంటూ ఉండడం మీ మానసిక లక్షణాలుగా ఉంటాయి సాధ్యమైనంత వరకు మంచి మిత్రులు సాహచర్యానికై ప్రయత్నించడం మంచిది భార్యాభర్తల మధ్య ఏవో చిన్న విషయాలపైనే ఘర్షణలు రగే సూచనలున్నాయి ఆర్థికస్థితి సామాన్యమైన తృప్తిని మాత్రమే అందజేయగలుతుంది ఖర్చులు తగ్గించుకొనడం మంచిది.

### మకరం

ఉత్తరాషాఢ 2 3 4, శ్రవణం ధనిష్ఠ 1,2 జనవరి 14 ఫిబ్రవరి 14మధ్యపుట్టినవారికి

ఏదో తెలియని ఆందోళన మనస్సును కుంగదీసుంటుంది చేయవలసిన విధులలో అలసక్తత, పరధ్యానం మిమ్మల్ని మీ సన్నిహితులు కొన్ని సందర్భాలలో అపార్థం చేసుకొనేందుకు దారితీయవచ్చు. ఒంటరిగా ఒక్క క్షణమైనా గడపకుండా నలుగురిలోనూ తిరుగుతూ సరదా కబుర్లవైపునకు మనస్సును మళ్ళించే ప్రయత్నం చేయడం అవసరం. డబ్బు మీచేతికి అందినట్లే అంది అంతలోనే మాయమైపోతూ ఉ

FOR FLOORINGS
KOHINOOR TILES
ARE BEST IN MOSAIC & TERRAZO
opp. ZAMARRUD MAHAL
abid road, hyderabad
ph.37775, tlx. 45800

దీర్ఘరోగులకు ఉత్తమ సిద్ధవైద్యము
హస్తప్రయోగం, అంగము చిన్నదగుట, అవసర కాలమందు అసంతృప్తి, శుక్లనష్టం, నపుంసకత్వం, హెర్నియా, కుష్ఠు, బొల్లి, చర్మవ్యాధులు పోస్టు ద్వారా కూడా నమ్మకముగా అపరేషన్ లేకుండా నయం చేయబడును
శ్రీబాలాజీవైద్యశాల డాక్టరేట్
మాస్టాడిగుడివద్ద, ఫోన్ 551, తెనాలి
బ్రాంచి: 9డి.శివాజీస్ట్రీట్ మద్రాస్-17
(SUVARNA)

మున్సిపల్ కౌన్సిలు కార్యాలయము
కరీంనగర్
నెం: 1752/ఇ1/74 తేది 13.8.1974

## టెండరు ప్రకటన

ఎంప్లాయిమెంట్ ఆఫీసు నుండి జగిత్యాల్ రోడు వరకు పనుతం గల బి.టి. రోడుపై రెన్యూలు కోట్ను వేయుటకు మరియు మెయింటనెన్సుకు కరీంనగర్ మున్సిపాల్టీచే రిజిస్టరైన కంట్రాక్టర్ల నుండి సీలు వేయబడిన టెండర్లు ఆహ్వానింపబడుచున్నవి. టెండరు ఈ కార్యాలయమునకు 4.9.74వ తేదీ మధ్యాహ్నం 4.00 గంటల్లోగా చేరునట్లు పంపాలి మరియు అదే రోజున సాయంత్రం 4.30 గంటలకు తెరువబడును. అభిలాషగల మున్సిపల్ కంట్రాక్టరు కమీషనర్ మరియు స్పెషల్ ఆఫీసర్, కరీంనగర్ మున్సిపాల్టీ 30-8-1974వతేదీలోగా వ్రాతపూర్వకంగా దరఖాస్తు చేయాలి. టెండరు షెడ్యూళ్లను ఈ మున్సిపాలి నుండి 2-9-74వ తేదీన రు. 10.20/- లను చెల్లించి కార్యాలయపు వేళల్లో పొందవచ్చును.

టెండరరు అంచనా విలువలో 2½% రు. 265.00 వంతున ధరావతు పెట్టి మున్సిపల్ కార్యాలయంలో చెల్లించి మరియు సదరు రసీదును టెండరు షెడ్యూలుతో జతపర్చి పంపాలి. తక్కువ టెండరును అంగీకరించుటకు మున్సిపల్ కమీషనర్ మరియు స్పెషల్ ఆఫీసర్ బాధ్యులు కారు.

కమీషనర్ అండ్ స్పెషల్ ఆఫీసర్
కరీంనగర్ మున్సిపాలీ

## తమిళనాడు థియేటర్ల మూసివేత ఉద్యమం విరమణ

వినోదం పన్ను హెచ్చింపు సమస్యపై చర్చలు జరపడానికి అనుకూల వాతావరణం కల్పించ వలసిందని ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధి చేసిన విజ్ఞప్తిని పురస్కరించుకొని సినిమా థియేటర్లను తెరిచివేయాలని నిర్ణయించారు. చలన చిత్రపరిశ్రమ సమస్యల్ని గత సోమవారంనాడు నిర్ణయించుకొన్నది.

ఈనెల 16వ తేదీనుండి తమిళనాడులోని 1300 సినిమా థియేటర్లను మూసివేశారు.

గ్లోవులు (రబ్బరు)
ఇండస్ట్రియల్ మరియు ఫ్యామిలీకి
(ఆసిడ్/అల్కలి ప్రూఫ్)
హాట్ వాటరు కెమికల్
అన్నిరకములైన థర్మామీటర్లు
సరసమైన ధరలకు
దేశాయ్ సర్జికల్ అండ్ మెడికల్ ఏజన్సీస్
సాగర్ టాకీస్ హైదరాబాదు-1

మీరు అన్నిరకాల బలహీనతలు, నిద్రలేమి, బలంకోల్పోవుట, నరముల బలహీనత లిక్యూరియా అయిలంట్స్ పెయిన్, కాఫ్ పిల్స్ పమాదకరమైన జటిల వ్యాధులతో బాధపడుచుంటే నేడే డాక్టర్ మీర్జా షౌకత్ అలీ బేగ్. సెక్స్ స్పెషలిస్ట్ (గవర్నమెంట్ రిజిస్టర్డు)ను సంప్రదించండి మరియు శక్తి, బలం, యవ్వనాన్ని పొందండి
సమయం; ఉదయం 8 నుండి 12 గంటలు మరియు సాయంత్రం 4 నుండి 5 గంటలు, ఆదివారం కూడా తెరిచివుంచబడును.
నవజీవన్ క్లినిక్
మొగల్‌పురా, పత్థర్-కా మకాన్, ఖాజాఖాన్ చిలా వెనుక, హైదరాబాదు,
ఫోను: 44223
(Khan & Sons)

సం॥ పదింతలు 150 సంవత్సరాలు
డాక్టర్ మాలిక్ ఆర్ ఎమ్. పి.
బలము, శక్తి, అన్నివిధములైన బలహీనతలకు నమ్మకంగాను ప్రత్యేకంగాను వయం చేయగల విప్పులు వైద్య వృత్తి 150 సంవత్సరాల నుండి వీరి వంశపారంపర్యమని మరువకండి
సం॥ పదింతు వేళలు ఉదయం 9.00 నుండి 1.00 గంట సాయంత్రం 5.00 నుండి 8.00 గంటలు
మోడరన్ డిస్పెన్సరీ ఫోన్: 61401
మొదటి అంతస్తు వెంకటేశ్ టాకీస్ పక్కన, నారాయణగూడ, హైదరాబాదు-29

Swaj
స్వాజ్
డెటర్జెంట్ ఉతికే పొడరు
చన్నీళ్లలో
అతి తెల్లని ఉతుకుకు.
బొరాక్స్ ప్రత్యేకముగా కలది
కనుక మీ దుస్తులు పట్టువలె
మృదువుగా అవుతాయి.
SWAJPHARMA-7174 TEL

# చిత్రభూమి

## ఆదర్శ దాంపత్యపు విషాద గాథ-"దీర్ఘ సుమంగళి"

ఇంటిల్లిపాదినీ ఎంతో కష్టపడి పెంచి పెద్దల్ని, ఆదర్శవంతులుగా తీర్చి దిద్దాడు కొడుకు తండ్రి మీదికి తిరగబడి సవాలు తల్లిదండ్రుల ఆదర్శ దాంపత్యంలోని అనురాగాల్ని అవగాహన చేసుకొనగలిగిన సంతానం మనోవికాసాన్ని పదిర్చించడానికి జరిగిన ప్రయత్నం దీర్ఘసుమంగళి సమస్యా ప్రధానమైన చిత్రాన్ని నిర్మించడానికి జరిగిన ప్రయత్నం హర్షించదగినదే గాని అనవసరపు సన్నివేశాలను తొలగించడం కథకు అవసరమైన సన్నివేశాలను వదలివేయడం వల్ల కథతోకాలేని కథ అనిపించేటట్లుగా తయారుచేశారు ప్రేక్షకులంతా ఒకదానికి వచ్చేదాకా ఓపికపట్టి ఆదర్శ దంపతులు కాలిట పంతం కిట్టక ఉన్నట్టు ఉంచేసారు కన్నుమూసారు

ఆదర్శానికి మారుపేరుగా జీవితం సాగించాలనుకొనే వ్యక్తిగా కృష్ణ చక్కగా నటించారు వృద్ధాప్యంలో పిల్లలకుదూరమై కన్నకొడుకు బాధ భరించలేక ఆదర్శ నారీమణిగా పెక్కి కర్కోటకుడుగా కనిపించినా మెతని మనసుగల భర్తను నొప్పించలేక లోలోపల కుమిలి, పాణిపీడికి తెచ్చుకున్న స్త్రీ పాత్రను ఉమన చాలా సమర్థంతో పోషించింది

సమస్యా ప్రధానమైన తమిళ మాతృకను ఆధారంగా తీసుకొని నిర్మించిన ఈ చిత్రం హిందీ చిత్రంలోని "దమ్‌మారో దమ్" అనేపాట కుంటి అనుకరణతో పదహారణాల అచ్చమైన తెలుగు చిత్రంగా తయారైనది.

కేవలం నాయికా నాయకుల పేమ కలాపంగా మాత్రమేగాక రెండు తరాల మధ్యమధ్యలను కళకుకట్టినట్టు చూపిన ఈ చిత్రం అందరూ చూడదగినది.

-"రఘు వీర్"

* * *

## అభ్యుదయ చిత్ర నిర్మాతల సంఘం

అభ్యుదయకర భావాలు కల చలన చిత్రనిర్మాతల సంఘం ఏర్పాటు చేయడానికి యత్నాలు జరుగుతున్నాయి.

సామాజిక చైతన్యంతో ప్రయోజనాత్మకమైన, కళాత్మకమైన చిత్రాల నిర్మాతల హక్కులను, ప్రయోజనాలను పరిరక్షించేందుకై వారిని సంఘటిత పరచడానికి కె అబ్బాస్, సి ఎల్. దీర్, ఎమ్ ఎస్ సత్యు, రమేశ్ సెగల్ యత్నాలు జరుపుతున్నారు ఈ సంఘానికి ప్రథమ్య పరిగణన పొందాలని కూడా వారు సంకల్పించారు.

* * *

## మమతావారి వర్ణచిత్రం

"పల్లెపడుచు"ను వచ్చేనెలలో విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్న మమతా కంబైన్స్ వారి రాజు ప్రకాశ్ హైదరాబాద్‌కు చెందినగోడిగోడమ్‌తో కలసి కలర్ చిత్ర నిర్మాణానికి ఏర్పాటు పూర్తి చేశారు ఈ చిత్రానికి దర్శకత్వం బిడిబింగ్ కె. సత్యం నిర్వహిస్తారు

* * *

## సౌభాగ్యవతి

భవానీ ఆర్ట్ పిక్చర్స్ పతాకం క్రింద పి నాగభూషణం యాదవ్ పి సి. రెడ్డి దర్శకత్వంలో నిర్మిస్తున్న సాంఘిక చిత్రం "సౌభాగ్యవతి" రెండు పాటలు చిత్రీకరణ మినహా మిగిలిన చిత్రం పూర్తయింది

కృష్ణ, శారద, గుమ్మడి, అల్లు రామలింగయ్య, గిరిబాబు, మిక్కిలినేని, ముక్కామల, భారతి, రమాప్రభ, సుమ, రత్న, ఛాయాదేవి మొదలైన వారు నటవర్గంలో ఉన్నారు

జాన్సన్ సంభాషణలు సమకూర్చగా కథకులు వేటూరి పాటలు వ్రాశారు. సంగీత దర్శకులు సత్యం లక్ష్మీగోరి ఛాయాగ్రహణం: కన్నప్ప, లక్ష్మీవిల్సన్ వారు దీన్ని విడుదల చేస్తారు.

* * *

## శ్రీ లక్ష్మీ ప్రొడక్షన్స్ "దేవుడుచేసిన పెళ్లి"

శ్రీ లక్ష్మీ ప్రొడక్షన్స్‌వారి మూడవ చిత్రానికి "దేవుడుచేసిన పెళ్లి" అనే పేరును స్థిరపరిచారు

నిర్మాత ఎ పూర్ణచంద్రరావు తాతినేని రామారావు దర్శకత్వంలో నిర్మిస్తున్న 'దేవుడుచేసిన పెళ్లి" లో శోభన్ శారద ముఖ్యపాత్రధారులు

పశ్చిమ గోదావరి జిల్లా పేంద్ర గ్రామములో షూటింగ్ జరిపారు మే ఇరవైఐదు నుండి జూన్ ఒకటివరకు జరిగిన షెడ్యూల్లో కొత్త బాలనటుడు చిరంజీవి కాయికుమార్ గుడ్డిగాని పాత్రను పోషించాడు ముదాసు పరిసర ప్రాంతాలలో అవుట్‌డోర్ షూటింగ్ జరిగింది నవంబర్‌లో విడుదల చెయ్యటానికి సన్నాహాలు చేస్తున్నారు

నటవర్గంలో గిరిబాబు, రావు గోపాలరావు, జాకరాల, గోకిన రామారావు, విజయలక్ష్మి, కె విజయ, మల్లాది, తారాకృష్ణ, కాయికుమార్, మాస్టర్ రాము మొదలైనవారు ఉన్నారు

కథ: గొల్లపూడి, మాటలు, సత్యానంద్, పాటలు: సి నారాయణరెడ్డి, దాశరథి వ్రాశారు. సంగీతం: టి. చలపతిరావు, ఛాయాగ్రహణం: కన్నప్ప, లక్ష్మీవిల్సన్ వారు దీన్ని విడుదల చేస్తారు

* * *

## నవత చిత్ర వారి తొలి చిత్రం

ఎస్. కృష్ణంరాజు నవత చిత్రపతాకం క్రింద సంగీతం శ్రీనివాసరావు దర్శకత్వంలో నిర్మిస్తున్న తొలి చిత్రం కోసం రెండు పాటలు కెమెస్టీలో రికార్డ్ చేశారు

దాశరథి వ్రాసిన...

"మోగింది వీణ పలికేపదే హృదయాల లోన-ఆ దివ్య రాగం అనురాగమె..."

సాగిందిలే అనే గీతాన్ని సుశీల పాడగా చిత్రంలో యీ పాటను శారదతో చిత్రీకరిస్తారు

సుశీల పాడిన మరో పాట...

"ఓ కొండపల్లిబొమ్మా-నీ కులుకుచాలమ్మా పరువాల అందాల పదిలపరచుకోవమ్మా"

అనేది నారాయణరెడ్డి వ్రాశారు దీన్ని కూడా శారదతోనే చిత్రీకరిస్తారు

సంభాషణలు డి వి నరసరాజు వ్రాశారు సంగీతం టి కె వెంకటేష్ సమకూరుస్తున్నారు అన్నపూర్ణా వారు ఈ చిత్రాన్ని విడుదల చేస్తారు.

* * *

## కొత్త సంస్థ బన్నీ ఆర్ట్స్

బన్నీ ఆర్ట్స్ ఇంటర్నేషనల్ అనే కొత్త సంస్థ "దేవుడుచేసిన బొమ్మలు" అనే చిత్రాన్ని వచ్చేనెలలో నగరంలో నిర్మించబోతున్నారు ఈ చిత్ర నిర్మాతలలో, ఒకరైన పి. ఎం విద్యాసాగర్, దర్శకుడు దర్శపురి ఈ నెల 8వ తేదీన రవీంద్ర భారతి మినీథియేటర్‌లో పత్రికల వారికి ఈ చిత్రం కోసం రికార్డు చేసిన రెండు పాటలను వినిపించారు ఇందులో ఒకటి ఎల్ ఆర్ ఈశ్వరి పాడింది రెండవది బాలసు బహ్మణ్యం, జానకి, కలసిపాడినది ఈరెండుపాటలూ ఏం కె రాము వ్రాసినారు.

రోజారమణి రాజశ్రీ రత్న నాగజ్యోతి, ఎం సి. ప్రసాద్, సుధీర్, కె వి చలం నటవర్గంలో ఉంటారని చెప్పారు.

* * *

## శ్రీనివాస ఇంటర్నేషనల్ తొలి చిత్రం

శ్రీనివాస ఫిలిమ్స్ ఇంటర్నేషనల్ వారి తొలిచిత్రానికి పేరు పెట్టలేదు నిర్మాణం ఈ నెల 14న జమినీస్టూడియోలో దాశరథి వ్రాసిన సుజయ-యుగళగీతం రికార్డింగ్‌తో ప్రారంభమైనది

ఈ చిత్రానికి నోరి సమీరకుమార్ నిర్మాత; సి గంగాధర్ దర్శకుడు; సాహిత్యం తొలిముంత శివ సంగీతం కమలాకర, శారద, కృష్ణంరాజు నాయికా నాయకులు.

హాబ్ డబ్
(ఆలిండియా రిజిస్టరు నెం. 4091)
పిల్లల దగ్గు, కడుపు నొప్పి, మలబద్ధకము, కొమ్మునొప్పి మరియు అనేక రోగములకు 41 సం॥ నుండి హైదరాబాదు దక్కనులో 16 జిల్లాలలో వాడుకలో నున్నది ఈమందు పతి మెడికల్ షాపులో మరియు అన్నిచోట్లదొరుకును ధర 0-45 పైసలు.
హాబ్ డబ్ కం.
దేశీదవాఖానా అబ్దుల్ ఖయూం విరి మోఖంజాహి మార్కెట్, హైదరాబాద్-1.
ఆం. ప్ ఫోన్ నెం 41984
(IZRA)

35 సం॥ అనుభవం
పరిచీజము బుడ్డలు బీజకుళ్లు మొదలగు వ్యాధులకు ఆపరేషన్ లేకుండా గ్యారంటీగా బాగుచేయబడును
ఖాన్ అండ్ సన్స్ ఆసుపత్రి
గౌలిగూడ నయా బస్ డిపో ఎదుట, రామ్ మందిర్ రోడ్, హైదరాబాద్-12 ఆం.ప్
ఆఫీస్ ఫోన్: 42870 ఇంటి ఫోన్: 28544
(Khan & Sons)

జ్యోతిషం, మంత్రశాస్త్రం
ద్వారా రోగములు పరిహరింపబడును మీ భవిష్యత్తు జ్యోతిషం ద్వారా సరిగా తెప్పబడును వ్యాధులు కష్టాల తొలగిపోవుటకు ప్రేమ వివాహాలకు మిత్రత్వానికి ఉద్యోగ పరిమోషన్ పనులు మొదలగు వాటి సరిగ్గా సలహా పొందండి స్త్రీలకు ప్రత్యేక సమయాలు కేళలు ఉ॥ 8.00 నుండి 12.00వరకు 4.00 నుండి 8.00 గంటవరకు సం పదింతండి
ఆర్. శక్తివాలా
లాంప్ రిఫ్రెషర్ సర్వీసెస్‌వద్ద హైదరాబాద్
ఫోన్ 58497)
(Khan & Sons)

కాయకల్ప చికిత్స
హృదయము, ఊపిరితిత్తులు, పైత్య కోశము పూర్తిగా శిథిలము కాకుండే, రోగి తీవ్రస్థితిలో వుంటే ఈ చికిత్స పొందవచ్చును 3 లేక 4 మాసములలో ఈ చికిత్సవల్ల దేహములో వున్న అన్నివ్యాధులు నివారణమగుటయేగాక సగము వయస్సు కలిసివచ్చును అనగా 60 సం॥ వత్సరములవారు ఈ చికిత్స పొందిన 30 సంవత్సరముల ప్రాయములో వారికి వున్న యవ్వనం కలుగును ఇంగ్లీషు, ఆయుర్వేద, యునాని, హోమ్యోపతి ప్రకృతి వైద్యములవల్ల సాధ్యంకాని అన్ని వ్యాధులు నివారణమగును
వివరములు కోరువారుపోస్టు ఖర్చులకు రు. 2-00 M.O. పంపవలెను.
శ్రీ యోగాశ్రమము
పెద్దవాల్తేరు పోస్టు
విశాఖపట్టణము

SKOL SKOL
మేము ప్రథములము కాకపోవచ్చు
.....అయితే ఎవరికీ ద్వితీయులము కాము
షావాలీష్ అండ్ కంపెని లిమిటెడ్
హెవర్స్ లాజర్ బీర్
ధరలో ప్రత్యేక తగ్గింపును ప్రకటించుటకు సంతోషిస్తున్నాము.
డజన్‌కు రు: 6-00
1974 ఆగస్టు 25 నుండి అమలుజరుపబడింది.
SKOL SKOL

నైసిల్*
'శాండల్‌వుడ్'
మీ చర్మాన్ని రక్షిస్తుంది మీకు తాజాతనం ఇస్తుంది
సంవత్సరమంతా మీ చర్మాన్ని తుళుకుగా ఉంచి సంరక్షించుటకు ప్రత్యేకమైన పదార్థములు గలిగియున్నది నైసిల్ ఒక్కటే. దుర్గంధము కలిగించే సూక్ష్మజీవులను నాశనం చేయగల క్లోర్ ఫెనెసిన్ కలిగియున్నది. చెమటను పీల్చుకొనుటకు ప్రత్యేక విధముగా తయారు చేయబడిన పొడరు, స్వల్పమైన దురదలను, అంటువ్యాధులను రాకుండా అరికట్టుతుంది. అంతేకాదు! మనోహరమైన చందనపు సువాసన కలిగి ఉన్నది...మీకు తాజాతనం— నిజమైన తాజాతనం యిచ్చును!
మీ చర్మానికి అవసరమైన పౌష్టికీయుక్త, గుణవంతమైన నైసిల్ 'శాండల్‌వుడ్'ను ఎన్నుకోండి.

నైసిల్
'శాండల్‌వుడ్'
పౌష్టికీయుక్తమైన పొడరు
గ్లాక్సో లేబొరేటరీస్
*ట్రేడ్ మార్క్
Nysil-GN-154 TEL

## నేడు - రేపు గొప్పవేలం అమ్మకము

ఉదయం 10-30 గంటలకు

హైదరాబాదు, బషీర్‌బాగ్ లేడీ హైదరీకట్‌లో హైదరాబాదు పురపముఖులు మరియు నవాబులనుండి సేకరించిన ఎంపిక బాస్టెటు, లాండిలియర్స్, కట్‌గ్లాస్ హాల్ బాకెట్లు, మారబుల్, పింగాణి మరియు కంచు పతిమలు, పాత పాత్రసామానులు మరియు కబోర్డు మరియు పెద్దమొత్తాలలో గృహోపకరణ వస్తువులు వేలం వేయబడును

మహమ్మదాలి (బికామ్) అండ్ బదర్ ఆక్షనీర్స్,

(తండ్రిపేరు: హాజీమహమ్మద్ మహబూబ్ తోసపైడ్ ఆక్షనీర్స్) సబర్మతీ హౌస్ హోర్డురోడ్, హైదరాబాదు. ఫోను: పి పి 48977

(Khan & Sons)



ఇదో, ఇక్కడ ఒక క్రొత్త రకమైనది!

# అజాక్స్

యస్‌ఐసి సీళ్లు తగలనివ్వని కాగితము



అడ్డంవంటి నునుపుదనానికి

కార్బొరండమ్ యూనివర్సల్ లిమిటెడ్

మద్రాసు • కలకత్తా • బొంబాయి • న్యూ ఢిల్లీ

SISTA'S-CU-2/74 TE

"రేసు" పందెగాడు-1

"జాక్‌పాట్" జగ్గయ్య

"జాక్‌పాట్" జగ్గయ్యే ఆ వచ్చింది!

"జాక్‌పాట్" కాయటమే ఆయనకు నచ్చింది

"విన్" "ప్లేస్" అంటేనే ఆయనకు అసహ్యం

"జాక్ పాట్" గెలవటమే అతని ధ్యేయం!

జగ్గయ్యగారూ, "కన్సోలేషన్ జాక్‌పాట్" కూడా ఉంది!

మలక్‌పేటవద్ద విజయం సాధించు!

ఆదివారం 25 ఆగస్టు

మద్రాస్ గోల్డ్‌కప్ అండ్

బార్మినార్ గోల్డ్‌కప్

హైదరాబాద్ రేస్ క్లబ్

FDSH-HRC-745



ఆహా! ఇప్పుడు మీ కోసమే ఇదిగో ఓ క్రీమ్ హెయిర్ డై.

# వండరెక్స్



పెర్మనెంట్ క్రీమ్ హెయిర్ డై

డాగులు, మరకలు పడవు. వాడకంలో ఎంతో తేలిక. ఇది ఎంతో త్వరగా మీ తెల్ల జుట్టుకు ప్రకృతి సహజమైన నల్లదనాన్ని కలిగిస్తుంది. మీ జుట్టును అందంగా మెత్తగా మార్చాలి.

నేడు ప్రపంచంలో అసంఖ్యాకులైన స్త్రీలు, పురుషులు కూడా క్రీమ్ హెయిర్ డైలనే వాడడం ప్రారంభించారని గుర్తుంచుకోండి.

ఓహో! వండరెక్స్ ఎంత అద్భుతమైనది!

ప్రముఖ స్టోరులలోనూ, కెమిస్టుల వద్దనూ లభిస్తుంది.

బజాజ్ వండరెక్స్ ఇంటర్నేషనల్

41, లోయెడ్ బిల్డింగ్, పిరోజ్‌షా మెహతా రోడ్, బొంబాయి 400 001

టెలిఫోన్: 260931

Subhaqya MSC-57 Tel



బాక్సు మెనర్స్ ప్రింట్ ఏజన్సీస్

4-2-289 [illegible]


## ఆకాశవాణి

సోమవారం 26-8-1974

### హైదరాబాద్-ఎ

ప్రసారము 1

ఉ॥ 6-00 సుప్రభాతం 6-02 మంగళధ్వని, కార్యక్రమ వివరణ 6-10 భక్తి రంజని 6-40 సూక్తిముక్తావళి 6-45 పొలం పనులు 6-55 జాతీయ సమైక్యతపై 7-15 సంస్కృత పరిచయము 7-30 సంగీత సుధ 7.40 వార్తలు వార్తల

[illegible]

మున్నాలాల్ ఓరియంటల్ హైస్కూలు

లాలాగుడ, రాణిగంజ్, సికింద్రాబాద్ 6,6,7 తరగతులలో ఉచిత విద్యాసౌకర్యం సమర్థులైన ఉపాధ్యాయులచే పరిశ్రద్ధతో విద్యాబోధన ఏర్పాటు:

సిద్ధాంతి కృష్ణయ్య బి ఎ బి ఇడి

హెడ్మాస్టరు

(ARTEX)

ఇల్లు అమ్మకం

మలక్‌పేటలో, హైదరాబాదు రేస్ కోర్సు సమీపమున విశాలమైన నెం 16-9-758 ఇల్లు వెంటనే అమ్మబడును

ఇందులో సగభాగం కిరాయికి ఇవ్వబడినది కాని దానిపై సిటీ సివిల్ కోర్టులో వ్యాజ్యం నేయబడినది మరియు మిగిలిన సగభాగం ఖాళీగావున్నది మొత్తం ఎరియా 680 చ గ అన్ని సౌకర్యాలు గలవు

వివరాలకు సంప్రదించండి -

జె. మూసా అండ్ సన్స్

ఆక్షనీర్స్

ఫోను: 44111

పూర్తియౌవనం పొందండి



అత్యంతాధునిక విద్యుత్ పరికరాలతో చికిత్స చేయబడును నరముల బలహీనతకు వెంటనే పళ్ళాతి గాంచిన డా॥ రాజా ఎం ఎస్ సంప్రదించి కొంత జీవితాన్ని

ఆరోగ్యాన్ని పొందండి అర్జంటు కేసుల విషయంలో 12 గంటల సమయం చాలును వేళలు: ఉ॥ 9-00 నుండి రా॥ 9-30.

రాజా డిస్పెన్సరీ

సేవన్‌రోడ్ కాచిగూడ పబ్లిక్ టాకీస్‌వద్ద

హైదరాబాద్-27 ఫోన్: 52519

### హైదరాబాద్-బి

ప్రసారము 1

ఉ॥ 6-30 సుప్రభాతం మంగళధ్వని కార్యక్రమ వివరణ 6-40 [illegible] 7.05 కర్ణాటక సంగీతం 7.20 ఊహాలోకం 7.30 చిత్రసీమ 7.50 బాలల విద్యార్థులకు 8.10 హిందూస్థానీ సంగీతం 8.25 పిల్లిగానే 9.00 రోషనలి మూల్జి 9.30 ప్రసార సమాప్తి

ప్రసారము 2

మ॥ 1.45 వాద్యసంగీత 2.00 రాగ వైవిధ్య 2.20 పిల్లిగానే 2.30 మరాఠీ కార్యక్రమము 3.02 ప్రసార సమాప్తి

ప్రసారము 3

సా॥ యువవాణి 5.30 కర్ణాటకసంగీతం 5.45 ఫోరమ్ 6.10 పాశ్చాత్య సంగీతం 6.40 చిత్రసీమ 7.05 లలిత సంగీతం 7.20 మణిమంజరి 8.05 రోషనలి మూల్జి 8.15 కిడా వార్తా ప్రసారం 8.25 వాద్య వైవిధ్య 8.30 పార్లమెంటులో నేడు 9.00 రోషనలి మూల్జి 9.30 నరంగ్ ఉర్దూలో కార్యక్రమ 10.30 ప్రసార సమాప్తి

వైదిక ధర్మ ప్రచార కార్యక్రమాలు రేపు నగరంలో ప్రారంభం

సికిందరాబాద్, ఆగస్టు 24

సికిందరాబాద్ వైదిక ధర్మ ప్రచార సమితి ఆధ్వర్యాన ఇక్కడి అంబేద్కర్ సమీపానగల గీతాభవనంలో ఈ నెల 26 నుండి వచ్చే నెల 5వ తేదీ వరకు వైదిక ధర్మంపై ఉపన్యాసాలు కార్యక్రమాలు ఉంటాయి పండిత గోపదేవశాస్త్రి 'ఇతోప నివతు పై ప్రసంగిస్తారు

సాయంత్రం 7.30 గంటలకు సమితి అధ్యక్షుడు శ్రీ సోమా వెంకటేశ్వరరావు కార్యక్రమాలను వివరిస్తారు నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు శ్రీ టి రామదేవ్ తదితరులు మాట్లాడుతారు


ధర్మవిజయం

మన బాలబాలికలను మంచి పౌరులుగా తీర్చి దిద్దాలంటే, నిరుద్యోగుల యిక్కట్లు గట్టెక్కాలంటే, ఆదర్శంతో అజరామరి పోకుండా ఉండాలంటే, వదవండి ధర్మవిజయం సత్ సాహిత్యం పైసా ఖర్చులేకుండా ఉచితంగా తెప్పించుకోండి 50 వేలకు పైగా సభ్యులున్నారు మన గవర్నర్, మంత్రులు అంతా మెచ్చుకొన్న పరకం ఉచిత పత్రికలకు వేరే వాయండి

ధర్మముజయించాలి

పి. బి 1654, సికింద్రాబాద్ - 500003.


(Kuchi)


బహిరంగ ప్రకటన

మెసర్స్ హిందూస్తాన్ పెట్రోలియమ్ కార్పొరేషన్ లిమిటెడ్ వారు హైదరాబాద్ విన్డ్ మూసాపేటలో సర్వే నెం. 284 మరియు 285 గల 1732 చ గ (1448 చ మీటర్లు భూమిని దిగువ వెండర్ నుండి కొనుటకు తీర్మానించినారు

| ప్లాట్ నెం. | సర్వే నెం. | వెండర్ |
|---|---|---|
| 1-ఎ | 286 | టి మహాలక్ష్మి, భర్త పేరు తాటిపతి |
| 2-ఎ | 285 | బేలాడ అనంతయ్య |
| 2-బి | 286 | గోపిశెట్టి లింగయ్య |
| 7 | 284 | కాజా శేషమ్మ |
| 4 | 284 | పొట్టూరి కమలాదేవి |

పై కొనుగోలుకు సంబంధించి పై ఆస్తిపై ఏ వ్యక్తికైనా క్రయములు లేదా ఆక్షేపణలు వున్నయెడల అట్టి వానిని మెసర్స్ హిందూస్తాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్, 97, సర్దార్ పటేల్ రోడ్, సికింద్రాబాదు వారితో ఈ నోటీసు ప్రచురించిన తేదీ నుండి పక్షం రోజులలోగా రిజిస్టరు చేసుకోవాలి తదుపరి అమ్మకం ముగింపబడును మరియు ఆక్షేపణలేమియు చెల్లవు

లాసా

స్పెషల్ టీ

లంసా

చాకొలెట్ టీ

ఒకసారి ప్రయత్నించి రుచి చూడండి

మళ్ళీ మళ్ళీ పెట్టుది



నీలగిరి టీ ఎంపోరియం

మోజంజాహీ మార్కెట్, హైదరాబాద్


Andhra Bhoomi Press in Sarojini Devi Road, Secunderabad, Managing Editor and Publisher K. R. Nandagopal, M.A., B.Ed., Gove [illegible]

ఆరోగ్య, అనారోగ్య పరిస్థితులలో లోధ్ర

మహిళలు ఆధారపడునది.

ఆరోగ్య సౌభాగ్యములకు 70 సంవత్సరములు ప్రోగా ప్రసిద్ధికెక్కినది.

కేసరి కుటీరం (ప్రైవేట్) లిమిటెడ్

రాయపేట, మద్రాసు-14

ఏజెంట్లు: పీతారామ బదరల్ స్టోర్స్ (ఏజన్సీస్)

విజయవాడ-పిఠాపురరోడు-[illegible]

బెంగుళూరు






కాల్గేట్ టూత్ పౌడర్‌తో మీ చిగుళ్ళను, పళ్ళను కాపాడుకోండి. చెడుశ్వాసను కూడా అరికట్టండి

మీ కుటుంబంకొరకు ఎకానమీ సైజ్ కాల్గేట్ టూత్ పౌడర్ వేడే కొనండి. ఒక డబ్బా నెలల తరబడివస్తుంది. దాని చల్లని, ఉల్లాసకరమైన రుచిని మీరెంతో మెచ్చుకుంటారు!

TP.C.22 TE

నీలిపైభాగంగల 955




ఎవరెడి 955-ధరకు మించే పని యిస్తుంది

పని—

శక్తి నష్టం లేనందున ఎంతో కాలం బాగా పని చేసేందుకు అదనపు శక్తి పైకు లభ్యమగును.

శక్తి—

ప్రత్యేకమైన లోహపు దిగువభాగం సెల్‌కు సెల్ బాగా అంటిపెట్టి వుండేలా చేస్తుంది. తయారైన శక్తి నేవత్తూ ఉపయోగపడేలా చేస్తుంది.

సంరక్షణ—

దళసరైన అనేక పొరలుగల పై తొడుగు లీకేజి అరికట్టి మీ సామగ్రిని సంరక్షించును.

ఎవరెడి-నమ్మకానికి అర్థం